సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 17 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 56

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం విదియ మ.12.10 వరకు, పునర్వసు రా.2.40, వర్జ్యం మ. 2.41 నుంచి 4.17 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.48 నుంచి 11.36 వరకు

## నేడు పార్లమెంట్‌లో 'జమిలి బిల్లు'

- ఇప్పటికే బిజినెస్‌లో బిల్లును చేర్చిన ప్రభుత్వం
- బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్
- మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలకు ప్రస్తుతానికి మినహాయింపు
- బిల్లు ఆమోదానికి 361 మంది ఎంపీల మద్దతు అవసరం
- ఎన్డీఏకు 293 మంది - ఇండియా కూటమికి 235 మంది ఎంపీల బలం



మోడీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికల బిల్లు డిసెంబర్ 17వ తేదీ మంగళవారంనాడు లోక్‌సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెడతారు. ఇంతకుముందు డిసెంబర్ 16వ తేదీన లోక్‌సభ బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులను కూడా ప్రభుత్వం సర్క్యులేట్ చేసింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20తో ముగియనున్నాయి.

6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 384 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 100 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 2 శాతానికి పైగా పతనమైన టైటాన్ షేరు విలువ

## బంగ్లాదేశ్‌లో దాడులపై భారత్ గళం విప్పాలి



6లో

- హిందువులు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన
- పరిస్థితిని చక్కదిద్దేందుకు ఆ ప్రభుత్వంతో మాట్లాడాలన్న ప్రియాంక

## పోలవరం పురోగతిపై సమీక్ష

- అధికారులు ఇప్పటికే నిర్దేశించుకున్న కాల వ్యవధి కంటే ముందే పనులు పూర్తి కావాలి
- భూసేకరణకి చెందిన పనులు జూన్ 2026 నాటికి పూర్తి చెయ్యాలి
- భూసేకరణ కోసం సమర్ధవంతమైన అధికారిని నియమించడం జరుగుతుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2లో

సోమవారం ఉదయం పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని సమావేశ మందిరంలో మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, ఇరిగేషన్ , మైల్, అనుబంధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ , పోలవరం ప్రాజెక్ట్ పనులని యుద్ద ప్రాతిపదికన వేగవంతం చేయాలన్నారు.

## చైనా పర్యటనకు అజిత్ ధోబాల్



6లో

- గత అక్టోబర్‌లో న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య ఒప్పందం
- ఇండో-చైనా సరిహద్దుల్లోని వాస్తవ నియంత్ర రేఖ వెంబడి గస్తీ
- చైనాలో ధోబాల్ పర్యటించనుండటంతో ఎనలేని ప్రాధాన్యం

## తబలా వాద్యకారుడు జాకీర్ హుస్సేన్ ఇక లేరు



6లో

- రెండు వారాలుగా ఆసుపత్రిలో చికిత్స
- పరిస్థితి విషమించడంతో ఐసీయూకి తరలింపు
- జాకర్ హుస్సేన్ మరణాన్ని ధృవీకరించిన సోదరి ఖుర్షీద్

## నేడు రాష్ట్రానికి రాష్ట్రపతి ముర్ము

మంగళగిరిలోని ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొంటారు. 17న ఉదయం 11.20 గంటలకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తారు. 12.05 గంటలకు ఎయిమ్స్‌కు చేరుకుంటారు.

2లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విత్తనాల కొరత ఉండదు

- రబీ, ఖరీఫ్ సీజన్లకై జిల్లా స్థాయిలో అంచనా కేటాయింపులకు కసరత్తు
- రైతులకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు అందించాలి
- ఎస్.హెచ్.జీలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, సహకార సంఘాల ద్వారా ఎరవుల విక్రయాలు
- ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఏటా జిల్లా స్థాయిలో కలెక్టర్, అధికారులు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల్లో పండే పంటల అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులకు నివేదిక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




2లో

## రామేశ్వరం-శ్రీలంక మధ్య ఫెర్రీ సర్వీసులు

- భారత్-శ్రీలంక మధ్య రక్షణ సహకారానికి ఒప్పందం
- త్వరలో ఓ తుది రూపం ఇచ్చేందుకు ఇరుదేశాలు అంగీకారం
- శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే, ప్రధాని మోదీల ద్వైపాక్షిక చర్చలు

తమిళనాడులోని రామేశ్వరం-శ్రీలంకలోని తలైమన్నార్‌ల మధ్య ఫెర్రీ సర్వీసులు మొదలుపెట్టాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.



6లో

## పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ

- 100 పడకలు స్థాయికి అభివృద్ధి
- ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ
- ఇచ్చిన హామీ అమలులోకి తీసుకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరింది. ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది.

## అంతా ఇంతే!




మీ సెక్యూరిటీ దగ్గరకు రానిస్తారా సార్ ?

## డాక్యుమెంట్ల విలువ జగన్‌కు తెలియదు

- మాఫియాలు నడిపే నాయకుడు జగన్
- విజన్ 20-20 ద్వారా ఇంటికో ఐటీ ఉద్యోగిని తయారు చేశాం
- భూదందాలు చేసే వారిపై కఠిన చర్యలు
- మంత్రి అనగాని సత్య ప్రసాద్

మాఫియాలు నడిపే వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి విజన్ డాక్యుమెంట్ల విలువ ఏం తెలుస్తుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి, పెరిగిన ప్రవాసాందుల ఆదాయాలు విజన్ 20 -20 విజయానికి తార్కాణాలు అని తెలిపారు. విజన్ 20-20 ద్వారా ఇంటికో ఐటీ ఉద్యోగిని తయారు చేశామని మంత్రి సత్య ప్రసాద్ అన్నారు.



2లో

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొంటాం




2లో

- కొండపావులూరులోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ పరిశీలన
- హోమ్ మంత్రి అనిత

విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ద్వారా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు.

## రాష్ట్రానికి వర్ష సూచన



2లో

సముద్ర తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచనున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది.

## నేటి నుంచి ప్రజావేదిక



2లో

## వైసీపీ వల్లే అమరావతి ఆలస్యం

- అమరావతిని నాశనం చేయాలని జోన్-5ని వైసీపీ తీసుకువచ్చింది
- గత ప్రభుత్వం పాత కాంట్రాక్టులను రద్దు చేయలేదు
- మంత్రి నారాయణ

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు కావస్తోంది. అయినా ఇంకా అమరావతి రాజధాని పనులు మాత్రం మొదలు కాలేదు. ఇదిగో, అదిగో అంటూ ఆరునెలల కాలం గడిపేసిన కూటమి సర్కార్ ఇప్పుడు ఈ ఆలస్యం వెనుక వైసీపీ ఉందంటూ చావు కబురు చల్లగా చెబుతోంది.



2లో

సూర్య
విజయవాడ
మంగళవారం
17 డిసెంబర్ 2024




## నాగబాబుకు ఏ శాఖ? : పార్టీ వర్గాల్లో చర్చ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోదరుడు బాబుకు ఏ శాఖను కేటాయిస్తారనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ప్రత్యక్ష ఎన్నికల్లో అవకాశం లేక పోవడంతో ఎమ్మెల్సీ ఇచ్చి ఆ తర్వాత మంత్రి వర్గంలోకి కోవాలని ఇది వరకే నిర్ణయించారు. నారా లోకేష్ ని కూడా ఇది వరకు అలానే కున్నారు. ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అదే విధంగా నాగబాబుకు కూడా అవకాశం కల్పించారు.
చంద్రబాబు నాయుడు కేబినెట్ లోకి నాగబాబు ఎంట్రీ ఈజీగానే అయిపోయినా, నాగబాబుకు మంత్రిత్వ శాఖ కేటాయింపుపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు నాగబాబుకు మైనింగ్ శాఖ ఇస్తారనే టాక్ కూటమి వర్గాల్లో వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో నాగబాబుకు శాఖ కేటాయింపుతో పాటు ప్రమాణ స్వీకారం ముహూర్తం ఎప్పుడు అనే దానిపైన కూటమి వర్గాల్లోను ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాజా భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం చంద్రబాబును ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అమరావతి సచివాలయంలో సోమవారం సాయంత్రం కలిశారు. దాదావు 40 నిముషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. ప్రత్యేకించి నాగబాబు అంశంపైనే చర్చించినట్లు సమాచారం. నాగబాబుకు ఏ శాఖను కేటాయించాలి, ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేయించాలనే దాని పైనే ప్రముఖంగా చర్చించినట్లు తెలిసింది. తర్వాత జెమిలీ ఎన్నికలు, తాజా రాజకీయ పరిణామాలపైన చర్చించినట్లు సమాచారం.
దీంతో పాటుగా కూటమి భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య క్షేత్ర స్థాయిలో నెలకొంటున్న విభేదాలు, గొడవలు, వారిని ఎలా సమన్వయం చేయాలనే దానిపైన కూడా ఇరువురు చర్చించినట్లు తెలిసింది. నామినేటెడ్ పదవుల భర్తీ అంశ పైన చర్చించిన చంద్రబాబు, పవన్ కల్యాణు నామినేటెడ్ పదవుల మలి జాబితా పైన, ఎవరికి ఎన్ని ఇవ్వాలనే దానిపైన చర్చించి ప్రాథమికంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

# పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్ష

- అధికారులు ఇప్పటికే నిర్దేశించుకున్న పనులు కాల వ్యవధి కంటే ముందే పనులు పూర్తి కావాలి
- భూసేకరణ కి చెందిన పనులు జూన్ 2026 నాటికి పూర్తి చెయ్యాలి
- భూసేకరణ కోసం సమర్ధవంతమైన అధికారిని నియమించడం జరుగుతుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏలూరు బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సోమవారం ఉదయం పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని సమావేశ మందిరంలో మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, ఇరిగేషన్ , మైల్, అనుబంధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ , పోలవరం ప్రాజెక్ట్ పనులని యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలన్నారు. అందుకు నిర్దేశించిన పనుల విషయంలోను, టైమ్ లైన్స్ లక్ష్యాలను ముందుగా చెయ్యాల్సి ఉందన్నారు. వాస్తవత దృాఎక్పథం తో పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను ఛేదించే క్రమంలో అధికారులు మరింత సమర్ధవంతంగా పనితీరు చూపాల్సి ఉంటుందన్నారు. ఇరిగేషన్ అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు సాంకేతిక పరమైన అంశాలను గుర్తించి ఖచ్చితత్వం తో కూడి నిర్దుష్ట కాలములో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వొచ్చే సమావేశంలో పనుల వురోగతి, ప్రణాళిక అంశాల ప్రగతి పై సమీక్షా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మైలు రాళ్ళు చేరుకునేలా సాంకేతిక పరమైన అంశాలను గుర్తించి అడుగులు వేయడం ముఖ్యం అన్నారు. ఈ సీ ఆర్ ఎఫ్, దయ ఫ్రమ్ వాల్స్ పనులను సమాంతరంగా చేపట్టాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 ను డిసెంబర్ 24 నుంచి ఫిబ్రవరి 26 నాటికి పూర్తి చేస్తామని అధికారులు తెలువుగా డిసెంబర్ 25 నాటికి పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్యాప్ 2 పనులు డిసెంబర్ 27 నాటికి బదులు ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఇతర అనుబంధ పనులు మూడా సమాంతరంగా నిర్వహిస్తూ, యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చెయ్యాల్సి ఉంటుందన్నారు. లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ అనుసంధానం చేసే పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పనులు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. మెటీరియల్, ట్రైయిల్ రన్, సామాగ్రి తరలింపు అంశాల పై నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆచరణలో పెట్టడానికి అధికారులు, కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలన్నారు. భూసేకరణ కి సంబంధించిన మానవ వనరులు మంజూరు చెయ్యడం జరుగుతుందని , పర్యవేక్షణా చెయ్యడం కోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 26 జూన్ నాటికి భూసేకరణ సంబంధించి అన్ని పనులు పూర్తి చెయ్యాలని స్పష్టం చేశారు. మార్గదర్శకాలు మేరకు అవసరమైన అనుమతులు మంజూరు కు ప్రతిపాదనలు పంపడం జరగాల్సి ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేయాలని, అందుకు నిర్దేశించిన లక్ష్యాలను ముందుగా చెయ్యాల్సి ఉందన్నారు. వాస్తవంగా పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను ఛేదించే క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ ను ఒక ఐకానిక్ ప్రోజెక్ట్ గా ప్రత్యేక గుర్తింపు తీసుకొని రావాలని, అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. పనుల విషయంలో, వునరావాస తదితర అంశాల ను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకే పోలవరం ప్రాజెక్ట్ పనులు చేపట్టడం జరగాల్సిన అవసరం ఉందన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి చెందిన పనులు, పనుల వురోగతి సంబంధించిన వివరాలు పిపిటి ద్వారా ముఖ్యమంత్రి కి వివరించారు. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన నివేదికను సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రికి స్టేజ్ వారీగా వివరించడం జరిగింది.
రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. మనోహర్ , ఏలూరు ఎంపీ వుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యే లు చిర్రి బాలరాజు, మిరియాల శిరీష దేవి, మద్దిపాటి వెంకట రాజు, బత్తుల బలరామ కృాఎష్ణ, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్ , కామినేని శ్రీనివాస్, కొలికవూడి శ్రీనివాస రావు , పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, సలహాదారు ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎమ్. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్లు వేట్రిసెల్వి , పి ప్రశాంతి, ఏ ఎస్ దినేష్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, పి ఐ పి చీఫ్ ఇంజనీర్ కె. నరసింహా రెడ్డి, కేడిఎస్ సి ఈ బి. రాంబాబు , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ కే. విజయనంద్, పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎమ్. రఘురాం, మెగా డైరెక్టర్ సి హెచ్ పి సుబ్బయ్య, మెయిల్ సిఓఓ ఏ. సతీష్ బాబూ, మేసర్స్ బేయర్ మ్యాక్స్, జెసి పి. ధాత్రి రెడ్డి, అభిషేక్ గౌడ , పి వో ఐటిడిఏ పీవో అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ కే. కల్పశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



## విజన్ గురించి ప్రిజనరీకి ఏం తెలుస్తుంది

### మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజన్ గురించి ప్రిజనరీకి ఏం తెలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దోచుకోవడం దాచుకోవడంలో వైసీపీ అధినేత జగన్ రెడ్డిని మించినోళ్లు లేరని విమర్శించారు. విజన్ 2020ని ఎగతాళి చేసినోళ్లే నేడు ఫలితాలు అనుభవిస్తున్నారని చెప్పారు. ఉద్యోగాల గురించి మాట్లాడే జగన్ సైబరాబాద్ చూసి తెలుసుకోవాలని అన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయని దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. తండ్రి పాలనను వాడుకుని లక్ష కోట్లు దిగమింగిన ఘనత జగన్ రెడ్డిది అని మండిపడ్డారు. తన పాలనలో ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టిన నీచ చరిత్ర జగన్ రెడ్డిదేనని ఆరోపించారు. సీఎం చంద్రబాబు గురించి, విజన్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొంటాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ప్రకృాఎతి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నట్లు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎన్డీఆర్ఎఫ్ బృాఎందాలు ద్వారా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు. కృాఎష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విపత్తు రిస్క్ తగ్గింపుపై మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృాఎతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించనున్నారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని హోంమంత్రి అనిత చెప్పారు.

## నేడు రాష్ట్రానికి రాష్ట్రపతి ముర్ము

గుంటూరు జిల్లా: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. మంగళగిరిలోని ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొంటారు. 17న ఉదయం 11.20 గంటలకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తారు. 12.05 గంటలకు ఎయిమ్స్‌కు చేరుకుంటారు. స్నాతకోత్సవం అనంతరం గన్నవరం విమానాశ్రయానికి ప్రయాణమవుతారు. సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. కాగా రాష్ట్రపతి పర్యటనలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారు అలాగే డీజీపీ ద్వారకా తిరుమలరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్, గన్నవరం విమానాశ్రయ డైరెక్టర్‌తోపాటు కృాఎష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు పాల్గొననున్నారు.


# విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు

- రబీ, ఖరీఫ్ సీజన్ల ముందు జిల్లా స్థాయిలో అంచనా కేటాయింపులకు కసరత్తు
- రైతులకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు అందించాలి
- మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు
- ఎస్.హెచ్.జీలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, సహకార సంఘాల ద్వారా ఎరవుల విక్రయాలు
- వేర్ హౌసింగ్ కార్పొరేషన్ బలోపేతానికి చర్యలు
- మార్క్ఫెడ్, ఏపి సీడ్స్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షాలో మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఏటా జిల్లా స్థాయిలో కలెక్టర్, అధికారులు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల్లో పండే పంటల అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులకు నివేదిక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృాఎద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఉదయం ఏపి సీడ్స్, మార్క్ఫెడ్, ఏపి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించే అవకాశాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో 750 ఎకరాల్లో అందుబాటులో ఉన్నవిత్తన ఉత్పత్తి క్షేత్రాలను నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, తృాఎణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించేందుకు, సాగు ప్రోత్సహించేందుకు కృాఎషి చేయాలని సూచనలు చేశారు. రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35% రాయితీపై గోదాములు అద్దెకు ఇచ్చి గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత విక్రయించే వెసులుబాటు కల్పించాలని, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గోదాములు నూరు శాతం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, గోదాముల మరమ్మతులు, అవసరమైన సిబ్బంది నియామకానికి తక్షణ చర్యలు చేపట్టి కార్పొరేషన్ అభివృాఎద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.
రాయితీపై రైతులకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు అందించి, భూసారం పెంపు, నాణ్యమైన దిగుబడి వృాఎద్ధికి కృాఎషి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అవగాహన కల్పించి నూరు శాతం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.
గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువులు అవసరం మేరకు సరఫరా చేసి రైతులకు ఎరువులు సమృాఎద్ధిగా అందుబాటులో ఉంచాలని మార్క్ఫెడ్ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎరువులు నల్లబజారులో అధిక ధరలకు విక్రయించే పరిస్థితి ఉండకూడదని, సహకార సంఘాల్లో ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్ఫెడ్ ఎండీ మంజీర్ జిలానీ సమూన్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీకి వర్ష సూచన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కు వర్షాల ముప్పు ప్రమాదం పొంచి ఉంది. సముద్ర తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచనున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఈ అల్పపీడనం ఏర్పడింది. ప్రస్తుతానికి ఇది స్థిరంగా కొనసాగుతోంది. రానున్న 24 గంటల్లో ఇది బలపడనుంది. దీంతో మరింత తీవ్ర అల్పపీడనంగా మారనుంది. అలా తీవ్ర అల్పపీడనంగా మారిన తర్వాత తన దిశను మార్చుకుంటుంది. వాయువ్య దిశగా ప్రయాణించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలా దిశ మార్చుకున్న అల్పపీడనం ఈ నెల 18న తమిళనాడు రాష్ట్రంలో తీరం దాటనుంది. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్ లోను కనిపించనుంది. దీంతో ఈ నెల 17న అంటే మంగళవారం ఆంధ్రప్రదేలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. సముద్ర తీరం వెంబడి 30కిమీ నుంచి 35కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి మహర్ధశ

- 100 పడకలు స్థాయికి అభివృద్ధి
- ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ
- ఇచ్చిన హామీ అమలులోకి తీసుకొచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరింది. ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృాఎద్ధి చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిఠావురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనవు సిబ్బంది రానున్నారు.
★ ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు.
★ పెరిగిన ఆసుపత్రి సామర్థ్యానికి అనుగుణంగా 66 మంది అదనవు వైద్య సిబ్బందిని నియమించనున్నారు. వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది దీనిలో ఉంటారు. అదనవు విభాగాలు రానున్నాయి.
★ పిఠావురం ఆసుపత్రికి జనరల్ సర్జన్, చెవి-ముక్కు-గొంతు నిపుణులు, కంటి వైద్యం, ఆర్థోపెడిక్స్, పెథాలజీ, డెంటల్, రేడియాలజీ వంటి కీలక విభాగాలు రానున్నాయి. నర్సింగ్, వైద్య సిబ్బంది పెరగనున్నారు.
ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చిన ఆరు నెలలలోవునే అమలు కావడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యవసతులు కల్పన సాధ్యమవుతోంది. పిఠావురం పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలతోపాటు సమీపంలో పలు నియోజకవర్గాల ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

### కొత్తగా రూ.24,276 కోట్ల


## పనులకు సీఆర్‌డీఏ ఆమోదం

అమరావతి: కొత్తగా రూ.24,276 కోట్ల పనులకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపిందని మంత్రి నారాయణ వెల్లడించారు. సీఆర్‌డీఏతో జరిగిన మూడు సమావేశాల్లో కలిపి మొత్తంగా రూ.45,249 కోట్లకు సీఆర్‌డీఏ ఆమోదం లభించిందన్నారు. అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్ పనులకు ఆమోదం లభించిందన్నారు. మూడు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ సమావేశం అనంతరం మంత్రి నారాయణ వివరాలు వెల్లడించారు. అసెంబ్లీ భవనానికి రూ.765 కోట్లు, హైకోర్టుకు రూ.1,048 కోట్లు, ఐదు ఐకానిక్ టవర్లకు రూ.4,665 కోట్లు ఖర్చు కానుంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు కూడా చేస్తాం. అసెంబ్లీ భవనాన్ని 103 ఎకరాల్లో నిర్మిస్తున్నాం. ఏడాదిలో అసెంబ్లీ జరిగేది కేవలం 40 నుంచి 50 రోజులు మాత్రమే. మిగతా రోజుల్లో ప్రజలు అసెంబ్లీ భవనం టవర్ చూడవచ్చు. సందర్శకులు టవర్ పైకెక్కి నగరమంతా చూడవచ్చు. అసెంబ్లీ భవనం టవర్‌కు రూ.768 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

### అమరావతి పనుల ఆలస్యానికి

## వైసీపీనే కారణం

- అమరావతిని నాశనం చేయాలని జోన్-5ని వైసీపీ తీసుకువచ్చింది
- గత ప్రభుత్వం పాత కాంట్రాక్టులను రద్దు చేయలేదు
- మంత్రి నారాయణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు కావస్తోంది. అయినా ఇంకా అమరావతి రాజధాని పనులు మాత్రం మొదలు కాలేదు. ఇదిగో, అదిగో అంటూ ఆరునెలల కాలం గడిపేసిన కూటమి సర్కార్ ఇప్పుడు ఈ ఆలస్యం వెనుక వైసీపీ ఉందంటూ చావు కబురు చల్లగా చెబుతోంది. ఇవాళ అమరావతిలోని నీరుకొండలో పర్యటించిన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ విషయం చెప్పారు
నీరుకొండ లో ఎంజీఆర్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వురపాలన మంత్రి నారాయణ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని ఆర్ 5 జోన్ తీసుకొచ్చిందని నారాయణ ఆరోపించారు. ఆర్5 జోన్ లో పట్టాలు ఇచ్చిన పేదలకు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు లో అమరావతి రాజధానిపై ఉన్న కేసులు పరిష్కరించేలా ముందుకెళ్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం పాత కాంట్రాక్ట్ లు రద్దు చేయకపోవడం తో ఆరు నెలలు వృాఎధా అయిందన్నారు. లేదంటే అమరావతి పనులు ఎప్పుడో ప్రారంభం అయ్యేవన్నారు.

### మాఫియాలు నడిపే జగన్‌కి

## డాక్యుమెంట్ల విలువ ఏం తెలుసు?

- విజన్ 20-20 ద్వారా ఇంటికో ఐటీ ఉద్యోగిని తయారు చేశాం
- భూదందాలు చేసే వారిపై కఠిన చర్యలు
- మంత్రి అనగాని సత్య ప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాఫియాలు నడిపే వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి విజన్ డాక్యుమెంట్ల విలువ ఏం తెలుస్తుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ విమర్శించారు. హైదరాబాద్ అభివృాఎద్ధి, పెరిగిన ప్రవాసాంధుల ఆదాయాలు విజన్ 20 -20 విజయానికి తార్కాణాలు అని తెలిపారు. విజన్ 20-20 ద్వారా ఇంటికో ఐటీ ఉద్యోగిని తయారు చేశామని మంత్రి సత్య ప్రసాద్ అన్నారు విజన్ 2047 ద్వారా ఇంటికో పారిశ్రామికవేత్తను కచ్చితంగా తయారు చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్‌కు ఆస్తులు సృాఎష్టించడం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. జగన్ పదే పదే చెప్పే అబద్ధాలను నమ్మకనే ప్రజలు నీకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు విజన్ అర్థం చేసుకుంటే భవిష్యత్తులో కనీసం నాయకుడిగానైనా ప్రజలు గుర్తిస్తారని మంత్రి సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

**వారికి కఠిన శిక్షలు తప్పవు..**

కాగా.. భూ దందాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. భూదందాలపై ఉక్కుపాదం మోవుతామని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే భూదురాక్రమణ (నిరోధక) చట్టం 2024ను తీసుకొచ్చామని గుర్తుచేశారు. జగన్ రెడ్డి అరాచకపాలనలో వైసీపీ నేతలు ప్రజల ఆస్తులను లాక్కున్నారని ఆరోపించారు. కాకినాడ పోర్టులో ప్రధాన వాటాను లాక్కొని అరబిందో వాళ్లకు కట్టబెట్టడం జగన్ రెడ్డి అరాచకానికి ఉదాహరణ అని మండిపడ్డారు. భూ దందాలపై కూటమి ప్రభుత్వానికి దాదావు 10 వేలకు పైగా ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈనెల ఆరో తేదీ నుంచి జరగనున్న రెవెన్యూ సదస్సుల్లో వైసీపీ నేతల భూ దందాలపై కూడా ప్రజలు ఫిర్యాదులు ఇవ్వవచ్చని అన్నారు.
ఫ్రీ హోల్డ్ పేరిట జగన్ ప్రభుత్వం భూములను దోచుకుందని అనగాని సత్య ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసైన్డ్ భూములు, చుక్కలు భూములపై రీ వెరిఫికేషన్ చేస్తున్నామన్నారు. 22ఏ కింద ఉన్న భూములను 6 లక్షల ఎకరాలును గత ప్రభుత్వం తీసి అమ్ముకుందని వెల్లడించారు. వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు సామాన్య వర్గాల అసైండ్ భూములను బెదిరించి లాక్కున్నారన్నారు.

**రీ వెరిఫికేషన్..**

ఫ్రీ హోల్డ్ భూముల పేరుతో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని.. రాష్ట్రంలో వీటన్నింటిపై ప్రభుత్వం రీ వెరిఫికేషన్ చేపట్టిందని అన్నారు. గత సీఎం క్రిమినల్ మైండ్‌తో భూ అక్రమాలు జరిగాయని.. అవన్నీ వెలికి తీస్తామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

అమరావతి: పోక్సో చట్టం కింద తనపై పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టివేయాలని వైకాపా () నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 24కు వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పిటిషనర్‌కు హైకోర్టు స్పష్టం చేసింది.

### నేటి నుంచి ఈ నెల 28 వరకు


## టీడీపీ కార్యాలయంలో ప్రజావేదిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజావేదిక ద్వారా పార్టీ కార్యకర్తల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆ మేరకు నేటి నుంచి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 16 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. 16న మాజీ మంత్రులు కేఎస్ జవహర్, దేవినేని ఉమా, ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, 17న ప్రభుత్వ సలహదారు ఎంపీ షరీఫ్, వర్ల రామయ్య, దీపన్రెడ్డి, 18న రవాణాశాఖ మంత్రి మండపల్లి రాంపస్రాదొడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మల్ల సురేంద్ర, 19న మండలి విప్ పంచుమర్తి అనురాధ, గండి బాబి, 20న మంత్రి సవిత, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గొట్టిముక్కల రఘురామరాజు, 21న గృాఎహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, పల్లా శ్రీనివాసరావు, ఆనం వెంకటరమణారెడ్డి, 23న ఎమ్మెల్సీ దువ్వారవు రామారావు, శాప్ చైర్మన్ రవినాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, 24న మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మంతెన రామరాజు, దేవదత్, 26న మంత్రి బీసీ జనార్దన్రెడ్డి, రెడ్డి సుబ్రహ్మణ్యం పీలా గోవింద సత్యనారాయణ, 27న వురపాలక శాఖ మంత్రి నారాయణ, పల్లా శ్రీనివాసరావు, బొడ్డు వెంకటరమణ చౌదరి, 28న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పల్లా శ్రీనివాసరావు, బి శ్రీనివాసులు పాల్గొననున్నారు.

# స్వర్ణరథంపై విహరించిన ఆది దంపతులు

● చూసేందుకు భక్తులకు రెండు కళ్ళు చాలలేదు

నంద్యాల: శివ పార్వతులు కొలువైన క్షేత్రం శ్రీశైలం. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంతో పాటు అమ్మవారి అష్టాదశ పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతోన్న శ్రీ గిరి క్షేత్రం. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తుతారు. శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఘనంగా స్వర్ణరథోత్సవం నిర్వహించారు. దగదగలాడుతూ, కాంతులినుతున్న బంగారు రథంపై ఆది దంపతులు విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదిదంపతులను చూసేందుకు భక్తులకు రెండు కళ్ళు చాలలేదు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకల్యాణార్ధం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ మాడవీధులలో రాజగోపురం, హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది. స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.





## పోలవరం, అమరావతి
# రాష్ట్రానికి రెండు కళ్ళు

● 2026, అక్టోబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తిచేసేందుకు దశలవారీ లక్ష్యాల కార్యాచరణ
● 2025, ఏప్రిల్ నాటికి 16, 400 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలనీ లక్ష్యం
● ఆర్ అండ్ ఆర్ 2026 నాటికి పూర్తి చేయాలనీ ప్రణాళిక సిద్ధం ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ఏలూరు/పోలవరం, సూర్య బ్యూరో : పోలవరం ప్రాజెక్ట్ ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. దయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు



గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు,మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు.

నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేశానని,ప్రాజెక్ట్‌ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్‌గా సమీక్షించనున్నారు. అప్పర్,లోయర్ డాం గ్యాప్ 1,గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్ కి రు.350 కోట్లు అవుతుందన్నారు.దీని వలన 2400 కోట్లుఅదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్నయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

### పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలించిన సిఎం చంద్రబాబు



పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులతో కలిసి ముందుగా గ్యాప్ 1 పనులను పరిశీలించి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్యాప్ -2 పనులు,డయాఫ్రమ్ పనులను పరిశీలించారు. ఆయా ప్రదేశాలలో ప్రాజెక్ట్ పనులపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనలను ముఖ్యమంత్రి పరిశీలించారు. రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధ కృష్ణయ్య (చంటి),కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, బత్తుల బలరామకృష్ణ,డిఐ జి జి.వి.జి అశోక్ కుమార్,జిల్లా కలెక్టర్లు కె.వెట్రి సెల్వి,మెగా కంపెనీ డైరెక్టర్ సిహెచ్ సుబ్బయ్య, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభృతులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

## సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ
# సమీక్షా సమావేశం

● పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకుని, సకాలంలో పనులు పూర్తి చేయాలని నేషనల్ హైవే, రైల్వే శాఖ అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం ● భూసేకరణ, అటవీ క్లియరెన్స్ త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూశాఖ అధికారులకు మంత్రి ఆదేశం ● డిసెంబర్ 2026 నాటికి రాష్ట్రంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని దిశానిర్ధేశం



ఏపీ స్టేట్, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలోని ఆర్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, రైల్వే, అటవీ, రెవెన్యూ, గనుల శాఖ ఉన్నతాధికారులతో నేడు టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ఆర్,బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, వి. రామచంద్ర, ఈఎన్సీ ఆర్ బీ, శేషు కుమార్, సీఈ మాధవి సుకన్య సీఈ రాకేష్ కుమార్ , ఆర్ ఓ పార్వతీశం , పీడీ, నేషనల్ హైవే, దీప, అటవీ శాఖ కన్సర్వేటివ్ ఆఫీసర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ, ఆధ్వర్యంలో), రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించడం జరిగింది. ఒక నిర్ణీత కాల వ్యవధిని పెట్టుకుని ఆయా ప్రాజెక్టుల పనులు సకాలంలో ప్రారంభించి, పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఈ సమావేశంలో నేషనల్ హైవేలు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్, నిధులు విడుదల, అలైన్ మెంట్ మార్పులు, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఆయా శాఖల మధ్య సమన్వయం వంటి సమస్యల పరిష్కారానికి మంత్రి ఆధ్వర్యంలోని టాస్క్ ఫోర్స్ కమిటీ పలు కీలక సూచనలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు జాతీయ రహదారులకు సంబంధించి అన్ని పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి.. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నేషనల్ హైవే పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

ఇందుకనుగుణంగా జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ, అటవీ క్లియరెన్స్, మైనింగ్ సమస్యలను నిర్దిష్టమైన కాలపరిమితిలో పూర్తి చేయాలని ఈ సమావేశంలో మంత్రి అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియను డిసెంబర్ 31 నాటికి 60 శాతం, జనవరి 31 నాటికి 100 శాతం పూర్తి చేస్తామని రెవెన్యూ అధికారులు మంత్రికి తెలిపారు.. అలాగే అటవీ క్లియరెన్స్ సమస్యలను జనవరి 15 నాటికి 70 శాతం, ఫిబ్రవరి 15 నాటికి 100 శాతం పరిష్కరిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో నేషనల్ హైవే ప్రాజెక్టులకు సంబంధించి 23 అటవీ క్లియరెన్స్ ప్రాజెక్టుల పనులు అపరిష్కృతంగా ఉండగా, ఇందులో 18 పనులు ఇప్పటికే ప్రోగ్రస్ లో ఉండగా.. వీటిలో 9 అటవీ క్లియరెన్స సమస్యలను జనవరి 15 నాటికి, మిగిలిన 9 అటవీ క్లియరెన్స్ సమస్యలను ఫిబ్రవరి 15 నాటికి పరిష్కరిస్తామని అటవీ శాఖ అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్, అలైన్ మెంట్ సమస్యలతో పాటు, స్థానికంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఆయా ప్రాజెక్టుల పనుల పురోగతి, నిధులు వంటి అంశాలపై అధికారుల నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకుని, అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నూతన రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి రైల్వే శాఖ నిధులతోనే భూసేకరణ ప్రక్రియ, రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని రైల్వే శాఖ అధికారులకు మంత్రి సూచించారు.

# జగన్ తప్పు చేసినా శిక్షించరా..?

● 40 ఏళ్ల రాజకీయం ఇదేనా..? ● సెకీ ఒప్పందంలో జగన్ అవినీతికి పాల్పడ్డారా? లేదా? ● ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ




అమరావి : మాజీ సీఎం జగన్ ను చెల్లెలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ఒక పట్టాన వదిలేలా లేరు. మొన్నటి వరకు ఓ రేంజ్ లో జగన్ పై విమర్శలు చేసిన షర్మిళ, ఇప్పుడు ఏకంగా జగన్ పై చర్యలెక్కడ అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. మీరు మీరు ఒకటే కాబట్టి, జగన్ పై చర్యలు తీసుకోరా అంటూ ఏకంగా సీఎం చంద్రబాబునే ప్రశ్నిస్తున్నారు. దీన్ని బట్టి సెకీ ఒప్పందంలో జగన్ అవినీతికి పాల్పడ్డారో లేదో కానీ షర్మిళ మాత్రం ఆ ఒప్పందం లక్ష్యంగా తన అన్నను గురి పెడుతున్నారు. తాజాగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి హోదాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. షర్మిళ ఓ ట్వీట్ చేశారు.

ఈ ట్వీట్ లో జగన్ పై చర్యలు తీసుకోవాలని, లేకుంటే మీరు కూడా మద్దతు పలికినట్లేనంటూ షర్మిళ చెప్పడం విశేషం. ఇటీవల సెకీ ఒప్పందంపై వైసీపీకి చెందిన విజయసాయి రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ తప్పు చేస్తే సెకీ ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేయలేదో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదే ప్రశ్నతో షర్మిళ, కూటమి ఎదురు ప్రశ్న వేశారు. విజయసాయి రెడ్డి చెప్పినట్లుగా సెకీ ఒప్పందాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు రద్దు చేయలేదో చెప్పాలన్నారు. ప్రభుత్వం మౌనంగా ఉందంటే, అదానీ ఒప్పందం అక్రమం కాదని ఒప్పుకున్నారా ? సక్రమం కాబట్టే రద్దు చేయలేదని చెప్పకనే చెప్తున్నారా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయం తప్పు.. మీ ఆరోపణల్లో నిజం లేదంటారా, పోనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది కూడా అంత తూచ్ కిందనేనా ? అదానీ జగన్ నే కాదు మిమ్మల్ని కూడా కొన్నారని చెప్తారా అంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. ముడుపులు వాళ్ళకేనా.. మీకు అందాయనే నిజం అంగీకరిస్తున్నారా సీఎం గారూ అంటూ షర్మిళ అనడం విశేషం. ఇదేనా బాబు గారు.. మీ 40 ఏళ్ల రాజకీయం ? 1750 కోట్ల లంచాలు తీసుకొని, రాష్ట్ర ప్రజల నెత్తిన 1.50 లక్షల కోట్ల భారం వేసి, అదానీకి మేలు చేసే డీల్ పై మీరు మౌనంగా ఉన్నా%% కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉద్యమాన్ని ఆపదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, న్యాయబద్ధంగా కోర్టు మెట్లు ఎక్కడానికి కూడా సిద్ధమని, ఇప్పటికైనా డీల్ రద్దు చేసి.. రూ.1750 కోట్ల ముడుపులపై దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని షర్మిళ డిమాండ్ చేశారు.

## తిరుపతి ఎయిర్ పోర్ట్‌లో
## శ్రీవాణి ట్రస్ట్ కౌంటర్‌ని పరిశీలించిన టీటీడీ చైర్మన్



తిరుపతి : తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో గల శ్రీవాణి ట్రస్ట్ కౌంటర్ ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టికెట్లు పొందుతున్న భక్తులతో మాట్లాడారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. విమానాశ్రయంలోని కౌంటర్లలో టికెట్ల పొందుతున్న భక్తులు టిటిడి చైర్మన్ ముందు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విమానాశ్రయంలోని కౌంటర్లో భక్తులు రోజు వారీ టికెట్లు ఎన్ని తీసుకుంటున్నారని కౌంటర్ సిబ్బందిని చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.

## రాజధాని నిర్మాణానికి
# 92 ఏళ్ల వృద్ధురాలు విరాళం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అమరావతి రాజధాని నిర్మాణానికి 92 ఏళ్ల వృద్ధురాలు రాష్ట్ర ప్రభుత్వానికి విరాళం అందించారు. తుళ్లూరు మండలం, అనంతవరం గ్రామానికి చెందిన బండ్ల వెంకటరత్నం అనే వృద్ధురాలు సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి రూ.1 లక్ష చెక్కును అందించారు. రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పడుతున్న శ్రమకు తోడ్పాటునందించాలని తాను భావించి ఈ విరాళాన్ని అందించినట్లు వెంకటరత్నం తెలిపారు. రాజధాని కోసం చొరవ చూపి చురుకుగా ముందుకొచ్చినందుకు ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు.

# జగన్‌కు జోగి రమేష్ షాక్

● కూటమి నేతల ర్యాలీలో పాల్గొడంపై అనేక అనుమానాలు



అమరావతి: ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడులో చాలా ఆసక్తికర సంఘటన జరిగింది. వైసిపి కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ కూటమి నేతలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి పార్థసారథితో కలిసి ఊరు మొత్తం ర్యాలీగా తిరిగారు. గౌత లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా టిడిపి నేతలతోపాటు వైసిపి నేత హాజరు కావడంపై ఒక్కసారిగా రాజకీయాల్లో చర్చ మొదలైంది. ఇప్పటికే పలువురు వైసిపి నేతలు 2024 ఎన్నికల ఫలితం తర్వాత జగన్‌కు బై బై చెప్పి కూటమి వైపు అడుగులు వేశారు. వారిలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య లాంటి వారు ఉన్నారు. ప్రస్తుతానికి ఏ పార్టీలోనూ చేరకపోయినా వైసీపీ నుంచి బయటకు వచ్చేసిన వాళ్ళలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఆళ్ళ నాని,గ్రంధి శ్రీనివాస్,రాపాక వర ప్రసాద్,వాసిరెడ్డి పద్మ లాంటి ప్రముఖులు ఉన్నారు. ఇక పార్థసారథి, లావు శ్రీకృష్ణదేవరాయలు, వసంత కృష్ణ ప్రసాద్ లాంటి వారు ఎన్నికలకు ముందే జగన్‌కు టాటా చెప్పేసి కూటమి వైపు వచ్చేశారు. ఇప్పుడు జోగి రమేష్ కూటమినేతలతో కలిసి కనపడేసరికి ఏపీ పాలిటిక్స్‌లో కొత్త డిస్కషన్ మొదలైంది.

**ఇటీవల కాలంలో కాస్త జోరు తగ్గిన జోగి రమేష్..**

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ కు అత్యంత విధేయుల్లో ఒకరిగా జోగి రమేష్ మెలిగారు. దానికి తగ్గట్టే ఆయనను మంత్రిని చేసిన జగన్ అప్పటి మైలాపురం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేష్ మధ్య నెలకొన్న వివాదాల్లో ఇద్దరూ తన పార్టీ వారే అయినా జోగి రమేష్ వైపే నిలబడ్డారు. వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారడం వెనక ఇది కూడా ఒక కారణం అని ఆయనే చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణ కూడా జోగి రమేష్ ఎదుర్కొంటున్నారు. దీనిపై నమోదైన కేసులో ఇప్పటికే పోలీసులు జోగి రమేష్‌ను విచారించారు. వీటన్నిటి నేపథ్యంలో గత కొంతకాలంగా జోగి రమేష్ రాజకీయంగా తన స్పీడ్ తగ్గించారు. అయితే ఎప్పుడూ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా మాత్రం మాట్లాడలేదు.

**విగ్రహ ఆవిష్కరణ కోసమే ర్యాలీ :** రాజకీయంగా చర్చ ఎలా ఉన్నా తాజాగా వైసీపీ నేత జోగి రమేష్ నూజివీడులో జరిగిన ర్యాలీలో పాల్గొన్నది కేవలం ఒక ప్రైవేట్ కార్యక్రమంగానే చూడాలని జోగి రమేష్ వర్గీయులు చెబుతున్నారు.

ఇందులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ ఆవిష్కరణ కోసమే కూటమి నేతలు పార్థసారథి, కొనికళ్ళ నారాయణ లాంటి వారి తో కలిసి పాల్గొన్నారని చెబుతున్నారు. తన పార్టీ నేతలు తనతో మాత్రమే ఉండాలని భావిస్తారని పేరున్న వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఈ అంశాన్ని ఎలా తీసుకుంటారో చూడాలి.

# ఒకే జిల్లా-ఒక ఉత్పత్తి

● ఉత్పత్తుల శ్రేణిని విస్తరించాలని మరియు రాష్ట్రం యొక్క సమృద్ధిగా ఉన్న వ్యవసాయ మరియు అనుబంధ ముడిసరుకు వనరులను ఉపయోగించుకోవాలి ● రాష్ట్ర ఎంఎస్ఎం ఈ శాఖ మరియు సేర్ఫ్ శాఖామంత్రి కే శ్రీనివాస్ ● కియా అనుబంధ రంగ పరిశ్రమల ద్వారా సుమారు లక్ష మందికి ఉపాధి పొందుతున్నారు ● రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో ఉమ్మడి అనంతపురం జిల్లా పారిశ్రామిక రంగంలో ముందడుగు ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత మరియు జౌళి శాఖ మంత్రివ సవిత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఒకే జిల్లా-ఒక ఉత్పత్తి' కార్యక్రమం కింద ఉత్పత్తుల శ్రేణిని విస్తరించాలని మరియు రాష్ట్రం యొక్క సమృద్ధిగా ఉన్న వ్యవసాయ మరియు అనుబంధ ముడిసరుకు వనరులను ఉపయోగించుకోవాలిరాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ శాఖ మరియు సేర్ఫ్ శాఖామంత్రి కే శ్రీనివాస్ పేర్కొన్నారు, సోమవారం పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ, సేర్ఫ్ అంశాలపై సంబంధాలు అధికారులతో, పారిశ్రామికవేత్తలతో, భిన్న అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ఏపీ ఐసీసీ పుట్టపర్తి జోన్ జిల్లా అధికారి సోనీ సహాని, అనంతపురం జిల్లా జిఎం శ్రీధర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంఎస్ ఎం ఈ మంత్రివర్యులు మాట్లాడుతూ ఉపాధి కల్పనలో రాష్ట్రంలోని సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలు మంచి ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. పెట్టుబడి ట్రాకర్ మరియు సింగిల్ డెస్క్, మరియు ఎగుమతుల పోర్టల్‌లతో సహా పరిశ్రమల కోసం వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రణాళిక అమలు చేయుచున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు తెలిపారు.టెక్నాలజీని ఉపయోగించుకొని పనిచేయగలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు. జాబ్ ఫస్ట్ విధానంతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీ, ప్రైవేటు పార్కు పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, డ్రోన్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, టూరిజం పాలసీలను తీసుకొచ్చామని వివరించారు.

అన్ని నియోజకవర్గాల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు పెడుతున్నామని తెలిపారు. వీటివల్ల 5 లక్షల మందికి ఉపాధి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు.ఉమ్మడి జిల్లాలో అపారమైన చేనేత కార్మికుల ఉన్నారని, వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, పరిశ్రమల స్థాపనకు ముందు వచ్చే వారికి ప్రభుత్వం ప్రోత్సహకాలు, వివిధ రకాల బ్యాంకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి, విరివిగా రుణాలు అందజేయడానికి కృషి చేయడానికి ఎస్ ఎల్ బి సి నందు పలు అంశాలనురాష్ట్రస్థాయిలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఎస్ హెచ్ జి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి విస్తృతంగా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు, ఫుడ్ ప్రాసెసింగ్ విధానము, మొదలైన పరిశ్రమలు స్థాపనకు మహిళలు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించి అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

**అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిమాట్లాడుతూ...**

చంద్రబాబు అంటేనే బ్రాండ్ జగన్ పాలన అంతా అప్పులమయమేనని, అయిదేళ్లలో వైసీపీ చేయని అభివృద్ధిమేం కేవలం 5 నెలల కాలంలోనే చేసి చూపించామని, చంద్రబాబు అంటేనే బ్రాండ్ అని, ఇందుకు రాష్ట్రానికి తరలొస్తున్న వేల కోట్ల రూపాయల పెట్టుబడులే నిదర్శనమని మంత్రులు సవిత, 2019 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపు ఆలోచనతో కియా పరిశ్రమలు తీసుకొచ్చి, ప్రపంచ పటంలో పెనుగొండ ప్రాంతాన్ని చూపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విజన్ 2047 ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి ధ్యేయంగా మరి కొన్ని పరిశ్రమలు తెప్పించడానికి ముఖ్యమంత్రి కృత నిశ్చయముతో ఉన్నాడని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో , పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, ఎల్డిఎం రమణ కుమార్, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, వివిధ బ్యాంక్ అధికారులు, ఉమ్మడి జిల్లాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Invesco Mutual Fund

The details of upcoming Investor Awareness Program(s) ('IAP') are as follows:

| Date | Time | Meeting ID | Passcode |
| --- | --- | --- | --- |
| December 19, 2024 | 4.00pm | 287 274 078 111 | Pp6A8uu7 |

Those who are interested to attend IAP are requested to email the details to us at iap@invesco.com

Date: December 17, 2024

Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

# సరికొత్త చరిత్రను సృష్టించిన గుకేశ్

ఇంతకాలానికి ప్రపంచ చెస్ సామ్రాజ్యానికి భారత్ నుంచి ఓ సరికొత్త ఛాంపియన్,ఆశాకిరణం దొమ్మరాజు గుకేశ్ రూపంలో ఆవిర్భవించడం అనేది ఎంతైనా అభినందనీయం.గురువారం జరిగిన చివరి గేమ్ లో గుకేశ్ 58 ఎత్తుల్లో చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్ ఆట కట్టించి వరల్డ్ టైటిల్ ను ఖారారు చేసుకోవడంతో పాటు పిన్న వయస్సులో ప్రపంచ చెస్ ఛాంపియన్ అయిన ప్లేయర్ గా కూడా తన పేర ఓ రికార్డు సృష్టించడంతో పాటు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత వరల్డ్ ఛాంపియన్ గా నిలిచిన రెండో భారతీయ చెస్ ప్లేయర్ గా సైతం తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్లేయర్ గా ఓ స్టార్ స్టేటస్ ను కైవసం చేసుకోవడం అనేది గుకేశ్ సాధించిన అతి గొప్ప ఘనతగా మనం అభివర్ణించవచ్చు.దీంతో ప్రపంచ చెస్ రంగంలో భారతదేశ ఖ్యాతిని,కీర్తి,ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో మరింతగా ఇనుమడింపజేశాడు ఈ 18 ఏళ్ల దొమ్మరాజు గుకేశ్.ఇక ఈ అనితరసాధ్యమైన,అద్వితీయమైన అఖండ విజయంతో రష్యా దిగ్గజం గ్యారీ కాస్పరోవ్ పేరిట 39 ఏళ్లుగా వున్న రికార్డును సైతం ఈ భారత గ్రాండ్ మాస్టర్ గుకేశ్ బద్దలు కొట్టడం అనేది ఓ చరిత్రాత్మికమైన, సంచలనాత్మక ఘట్టం అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు.అంతేకాదు క్లాసికల్ చెస్ లో ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన పిన్న వయస్కుడిగా ఇప్పటివరకు కాస్పరోవ్ ( 22 ఏళ్ల 6 నెలల 27 రోజులు,1985 లో కార్పోవ్ పై విజయం ) పేరిట రికార్డు ఉండేది.అయితే గురువారం ఈ అద్భుతమైన,అసాధారణ రికార్డును గుకేశ్ ( 18 ఏళ్ల 8 నెలల 14 రోజులు ) తిరగరాయడం అనేది నిజంగా యావత్ భారతదేశ క్రీడారంగానికి ఓ గర్వకారణమైన విషయం అనే మాట సత్యదూరం కాదు. అదేమాదిరి 11 ఏళ్ల చిన్నారిగా వున్న సమయంలో ఏదో ఒక రోజు ప్రపంచ ఛాంపియన్ అవుతానని చెప్పుకున్న ఈ కుర్రాడు ఎట్టకేలకు తన లక్ష్యాన్ని, బలీయమైన ఆశయాన్ని గురిపెట్టి మరీ సాధించి తన ఇన్నేళ్ల కష్టం,సాధన, త్యాగాలకు ఒక గొప్ప సార్థకత చేకూర్చుకున్నారు ఈ 18 ఏళ్ల భారత గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్.ఇక ఈ గెలుపు కథా కామిషు విషయానికి వస్తే ఈ క్లాసికల్ ఫార్మాట్ లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్ తో జరిగిన ఈ 14 గేమ్ ల పోరులో గుకేశ్ 7.5 – 6.5 పాయింట్ల తేడాతో విజయం సాధించి 13 గేమ్ లు ముగిసే సరికి ఇద్దరూ 6.5 – 8.5 పాయింట్లతో సమంగా ఉండగా నిర్ధాయక చివరి పోరులో గుకేశ్ తన అసాధారణ సత్తా చాటి 58 ఎత్తుల్లో లిరెన్ పై విజయడంకా మ్రోగించాడు.అయితే నవంబర్ 25 నుంచి మొదలైన ఈ సమరంలో 9 గేమ్ లు ' డ్రా ' గానే ముగిశాయి.గురువారం చివరి గేమ్ కు ముందు చెరో రెండు గేమ్ లు గెలిచిన ఈ ఇరువురు సమంగానే వున్నారు.ఇక ఈ గేమ్ కూడా ' డ్రా ' అయితే ' టైబ్రేక్ ' ద్వారా విజేతను నిర్ణయించాల్సిన పరిస్థితి వచ్చేది. కానీ గుకేశ్ ప్రత్యర్థి లిరెన్ కు ఆ అవకాశం ఇవ్వకుండా తన అత్యుత్తమమైన,సమ్మోహనమైన ఆటను కనబరచి,ప్రదర్శించి లిరెన్ ను పడగొట్టడం అనేది నిజంగా ఓ అపూర్వమైన, చిరస్మరణీయమైన విజయం అనడంలో ఎలాంటి సందేహం లేదు.దీంతో క్లాసికల్ విభాగంలో దిగ్గజ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ ( 2012) తర్వాత వరల్డ్ ఛాంపియన్ గా నిలిచిన భారత ప్లేయర్ గా గుకేశ్ నిలవడం ఎంతైనా ఓ మాటలకు అందని,వర్ణనకు కూడా అందని ఓ అద్వితీయమైన,వెలకట్టలేని విజయం అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఏదిఏమైన ఈ 18 ఏళ్ల భారత గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ఆటగాడిగా ఎదిగే క్రమంలో ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ అయిన తన తండ్రి రజనీకాంత్ తన కుమారునికి అన్ని సౌకర్యాలు,శిక్షణను అందించడంతో పాటు టోర్నీల కోసం ప్రయాణించేందుకు చాలాసార్లు వైద్య వృత్తిని సైతం పక్కకు పెట్టి సమయాన్ని కేటాయించి మరీ తన కుమారుడు గుకేశ్ ఎదుగుదలకు హితోధికంగా కృషి సల్పాడు.ఎట్టకేలకు ఆయన తండ్రి రజనీకాంత్ గారి అవిరళ కృషి,త్యాగాలు ఫలించడంతో పాటు కుమారుడు దొమ్మరాజు గుకేశ్ సాధన,కష్టం, అలాగే మైక్రో బయాలజిస్ట్ అయిన అమ్మ పద్మకుమారి కూడా అన్ని వేళలా కొడుకుకు అండగా నిలవడం,ఓటమి ఎదురైనప్పుడల్లా అతను తల్లితోనే మాట్లాడి ఆమె స్ఫూర్తిదాయకమైన మాటలు,గాథలతో గుకేశ్ మళ్ళీ కొత్త సమరోత్సహంతో బరిలోకి దిగేందుకు అమ్మ మాటలు ఓ ఊతకర్రలా, ఓ ఊరటలా ఉపయోగపడి ఈ రోజు ఒక్క భారతదేశమే కాదు యావత్తు విశ్వమే గర్వించదగ్గ ఓ గొప్ప ఛాంపియన్ ప్లేయర్ గా ఈ దొమ్మరాజు గుకేశ్ అవతరించాడు అనే మాట సత్య దూరం కాదు.ఏమైనా దిగ్గజ చెస్ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ రంగంలో మన భారతదేశ చెస్ రంగం తరపున ఓ ఆణిముత్యం లాంటి ప్రతిభా సామర్థ్యాలు గల ఓ గొప్ప ఛాంపియన్ ఆటగాడు దొమ్మరాజు గుకేశ్ రూపంలో లభించడం నిజంగా మన భారతదేశ చెస్ రంగం చేసుకున్న ఓ పూర్వ జన్మ సుకృతంగా చెప్పవచ్చు.జయ జయహో దొమ్మరాజు గునేశ్!జైహింద్! బోలో భారతమాతాకీ జై!


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జమిలి మరో నోట్ల రద్దు కాకూడదు

- "వన్ నేషన్ వన్ ఎలక్షన్" అంటూ బిజేపి తహతహ
- పార్లమెంటరీ వ్యవస్థ కాస్తా అధ్యక్షతరహా వ్యవస్థగా మారడానికి పునాది
- జమిలి ఎన్నికలతో ఖర్చు తగ్గి, దేశాభివృద్ధి వేగం
- ఇలా చెప్పడం ప్రజలను మభ్యపెడుతున్నట్టు అనిపిస్తోంది
- పాలకుల నుండి ప్రజలు ఆశించేది పారదర్శకత పాలన

ఏకెవి ప్రకాష్
9490254161



"వన్ నేషన్ వన్ ఎలక్షన్" అంటూ లోక్ సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని తహతహలాడుతున్న కేంద్ర ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. తరచుగా ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరుగుతుండడం వల్ల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) వలన పాలన స్తంభించిపోతుందని దీనివలన సంక్షేమ ఫలాలు ప్రజలకు ఆలస్యం అవుతున్నాయని కేంద్రం వాదన. జమిలి ఎన్నికల వలన ఎన్నికల ఖర్చు తగ్గి, దేశాభివృద్ధి వేగం పుంజుకుంటుందని చెప్పడం ప్రజలను మభ్యపెడుతున్నట్టు అనిపిస్తుంది.

పాలకుల నుండి ప్రజలు ఆశించేది పారదర్శకత, న్యాయబద్ధమైన పాలన, నాణ్యమైన విద్య-వైద్యం. వీటిని అందించి పౌరుల ప్రేమాభిమానాలను చూరగొనాల్సింది పోయి రాజ్యాంగ మూలాలను, రాజ్యాంగం మౌళిక స్వరూపాన్ని మార్చడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తుంది కేంద్రం.

జమిలి వలన దేశ పార్లమెంటరీ వ్యవస్థ కాస్తా అధ్యక్షతరహా వ్యవస్థగా మారడానికి పునాది కాబోతుంది. ప్రస్తుత సమాఖ్య వ్యవస్థ వలన ప్రాంతీయ ప్రయోజనాలకు పెద్దపీట వేయడం జరిగింది. జమిలీ అమలులోకి వస్తే సమాఖ్య స్వభావం దెబ్బతిని ప్రాంతీయ ప్రయోజనాలు మరుగునపడి జాతీయ ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యత సంతరించుకుంటుంది.

ప్రపంచంలో జమిలీ ఎన్నికల సంప్రదాయం బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికాలో కొనసాగుతున్నప్పటికీ, భిన్న సంస్కృతులు విభిన్న నేపథ్యాలు కలిగిన భారత్ కు అంతగా సరిపడకపోవచ్చు. తరచుగా ఎక్కడో ఒకచోట జరిగే ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వలన పార్టీలు ఇచ్చే ఎన్నికల తాయిలాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందే తప్ప అప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలకు అవాంతరాలు సృష్టించిన ఘటనలు ఎన్నడూ లేవు. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్న భారత్ కు ఎన్నికల ఖర్చు చాలా చిన్న విషయం. ఇక జమిలి వలన లబ్ధి ఎవరికి?

జమిలి చట్టంగా రూపుదిద్దుకోవాలంటే ఆర్టికల్ 82%ూ%, 83(2), 327 లకు రాజ్యాంగ సవరణ అనివార్యం. ఈ రాజ్యాంగ సవరణ చేయాలంటే లోక్ సభలో 2/3 సభ్యుల మెజారిటీ అవసరం. మూడింట రెండు వంతుల మెజారిటీ అంటే 362. కానీ ఎన్డీఏ ప్రస్తుత బలం 293. అంటే 69 తక్కువ అన్నమాట. మరి 2/3 మెజారిటీ లేకుండా, 50 శాతం రాష్ట్రాల అభిప్రాయాలకు తావు లేకుండా జమిలి బిల్లు నెగ్గడం అంత సులభమేమీ కాదు. మూడు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన సవరణలు కూడా చేయాలి. ఇది క్లిష్టమైన ప్రక్రియ.

ప్రజాస్వామ్యాన్ని నాణ్యంగా ప్రజలకు అందించాలని పాలకులు భావించాలి కానీ, చౌకగా ఆలోచించి ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా చేయకూడదు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని, సమాఖ్య వ్యవస్థను జమిలి ఎన్నికలు దెబ్బతీయడానికి ఎక్కువ అవకాశం ఉన్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశానికి కావలసింది వన్ నేషన్-వన్ ఎలక్షన్ కాదు, వన్ నేషన్-వన్ ఎడ్యుకేషన్, వన్ నేషన్-వన్ హెల్త్ కేర్ సిస్టం కావాలి. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే ఏ రాజ్యాంగ సవరణలు చెల్లవని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుని వెల్లడించింది.

నోట్ల రద్దు వలన ఒరిగిందేమీ లేకపోయినా బలవంతంగా ప్రజలపై రుద్దినట్లు జమిలి కూడా ప్రజలపై రుద్దబడుతున్నట్టు ప్రజలు భావించకూడదు. కాబట్టి దీనిపై విస్తృత చర్చ జరగాలి. హడావుడిగా కాకుండా అవసరమైనంత సమయం తీసుకుని సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రజలకు మేలు జరిగేలా పాలకులు ఆలోచించాలని ఆశిద్దాం.

# సినిమాల ద్వారా యువతరానికి ఇస్తున్న సందేశమేమిటి?

- వినోదం, ఆహ్లాదం మూడు గంటల కాలక్షేపం కావాలి
- కానీ దౌర్జన్యం, గుండాయిజం, రౌడీయిజం, దోపిడీ, నేర్పిస్తున్నాం
- స్మగ్లింగ్ చేసే వ్యక్తిని హిరో గా చూపడం ఏమేరకు ఆదర్శం
- వారికి జాతీయ అవార్డులు ఇచ్చి ప్రభుత్వాలు ప్రోత్సాహం
- ఇదే తరహాలో ఉండాలనుకునే యవత నిర్ణయాలు ఆందోళన కరం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్
9290826988



ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలో ఎవ్వరి నోట విన్నా పుష్ప సినిమా గురించే ముచ్చట్లు. పుష్ప సినిమా ద్వారా వినోదం, ఆహ్లాదం మూడు గంటల కాలక్షేపం మాట ఒక వైపు ఉంటే దౌర్జన్యం, గుండాయిజం, రౌడీయిజం, దోపిడీ, స్మగ్లింగ్, మారణ కాండ, హత్యలు, అర్ధనగ్న దుస్తులు ధరించడం,హింస, భీభత్సం సృష్టించ డం లాంటి సంఘటనలు అనేకం మరోవైపు ఉన్నాయి.యువతరం సినిమా లలో చూపిన విధానాన్ని నిత్య జీవితంలో అమలు చేయాలని హింస మార్గమును అవలంబించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

చిత్తూరు జిల్లాలో ఉండే ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే స్మగ్లర్ ను హిరో గా చూపడం వల్ల యువతరం స్మగ్లింగ్ పట్ల ఆకర్షితులయ్యే అవకాశం ఉంది. డబ్బుల ద్వారా ముఖ్యమంత్రిని మార్చవచ్చని రాష్ట్ర, దేశ రాజకీ యాలను శాసించవచ్చని జిల్లా, రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పలుకుబడి పెంచుకొవొచ్చనే సందేశం ఇచ్చేటట్లు సినిమాను రూపొందించారు. పుష్ప సినిమా ద్వారా నవరసాలు చూపిస్తే అందరికీ ఆమోదయోగ్యమైన విషయం గా ఉంటుంది కానీ హింసా, మారణకాండ, శృంగారం శృతి మించడం వలన యువతరానికి రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి.ఎంతో భవిష్యత్తు కలిగిన యువత పుష్ప లాంటి సినిమాల ద్వారా జైలు శిక్ష అనుభవించవలసి వస్తుంది. పుష్ప సినిమా ద్వారా రొమాంటిక్, మారణకాండ, శృంగారం శృతి మించి కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూసే అవకాశం లేకుండా పోయింది.

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ సంధ్య 70 ఎం.ఎం లో సినిమా రిలీజ్ రోజు అల్లు అర్జున్ సినిమా థియేటర్ కు రావడం తొక్కిసలాట జరిగి ఒక మహిళ మరణించడం ఆమె తొమ్మిది సంవత్సరాల బాలుడికి తీవ్రంగా గాయాలు తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే.తర్వాత పుష్ప విజయోత్సవ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరును కథానాయకుడు అల్లు అర్జున్ మరచిపోవడం తెలంగాణ ముఖ్యమంత్రి పేరును అడిగి తెలుసుకుని కృతజ్ఞతలు తెలియజేయడం ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తర్వత చిక్కడపల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు కావడం గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించడం నాంపల్లి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడం సాయంత్రం వరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం చకచకా సినిమా లలో చూపినట్లు ఉదయం నుండి రాత్రి వరకు పెద్ద డ్రామా నడిచింది.రాజకీయ,సినీ ప్రముఖులకు ఒక్క కుదుపు కుదిపేసింది.అధికార పార్టీ ఏమి చేసిన విమర్శించాలనే ధోరణి ప్రతిపక్ష పార్టీల నాయకులు అవలంబించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచి పద్ధతి కాదు.ప్రతిపక్ష నాయకులు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న నటుడిని అరెస్టు చేయడం విచారించదగిన విషయం గా పేర్కొన్నారు.దానికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఘాటుగానే స్పందిస్తూ పుష్ప ప్రదర్శన లో మహిళ చనిపోతే, తొమ్మిది నెలల బాలుడు గాయపడితే స్పందించని వారు డబ్బులు పెట్టి సినిమా తీసి డబ్బులు సంపాదించే నటుడిని అరెస్టు చేస్తే నానా హం గామా హడావిడి చేయడం లో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని విమర్శించారు.చట్టం తన పని తాను చేసుకు పోతుందని భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాం గం లో పేదలకు పెద్ద లకు ఒకే న్యాయం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వివరించారు. సినిమా లలో ఎంత మందిని చంపిన ఎన్ని ఆస్తులను ధ్వంసం చేసిన ఎంత దౌర్జన్యం గుండాయిజం రౌడీయిజం చేసిన పట్టించుకున్న దాఖలాలు నాథుడే ఉండడు.కాని నిత్య జీవితంలో సినిమా లలో చూపిన విధంగా కాకుండా తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని ఎంత పలుకుబడి, ఎంత డబ్బు ఉన్నా చట్టం నుండి తప్పించుకోలేరని పుష్ప సినిమా నటుడు అల్లు అర్జున్ ని అరెస్టు చేసిన సంఘటనతో ప్రజలకు తెలిసింది.

సినిమాలు అనేవి మంచిని పెంపొందించే విధంగా ఉండాలి.సినిమా ప్రభావం యువతీ, యువకులపై ఎక్కువగా ఉంటుంది కాబట్టి సినిమా లలో సమాజ రుగ్మత లను రూపుమాపే విధంగా ఉండాలి.కేంద్ర, రాష్ట్ర ఫీల్మ్ సెన్సార్ బోర్డు వారు సినిమా లలో సెక్స్, హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, ఫ్యాక్షన్ సినిమాలు, హింసను ప్రేరేపించే సంఘటనలు,చంపడాలు, రాజకీయాలను, చట్టాలను అవహేళన చేసే సినిమాలను అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవాలి. కొంత మంది నేరస్తులు బ్యాంకు దొంగ తనాలకు, హత్యలు, అత్యాచారాలు, దాడులు దౌర్జన్యాలు చేసినప్పుడు పోలీసులు ఇన్వెస్టిగేషన్ ఇంటరాగేషన్ చేసినప్పుడు తాము సినిమా లలో చూసి ప్రేరణ పొందినట్లు వెల్లడించినట్లు మనకు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా తెలిసిందే.

పుష్ప సినిమా నటుడు అల్లు అర్జున్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడం సినీ, రాజకీయ ప్రముఖులలో పెద్ద చర్చనే జరిగింది.జాతీయ స్థాయిలో అల్లు అర్జున్ అరెస్టు సంఘటన యువతకు సినిమా లలో చూపిన విధంగా నిజజీవితంలో ఉండదనే విషయం తెలిసింది.

# అనాగరిక పోకడ రాజకీయ వారసత్వం

- వారసులను పెంచేందుకు నేతల తహతహ
- దేశం అభివృద్ధికి నోచుకోక పోవటానికి సగం కారణం
- పెద్ద బలహీనతగా మారిన వారసత్వ రాజకీయం దీనిని నుంచి బైట పడాల్సిన ఆవశ్యకత ఉంది
- ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడాలి319(బి) అనురించాల్సిన అవసరం ఉంది

- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

తమ వారసులను పెంచి పోషించడంతోనే,వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్య కాలం కాస్త గడించిపోతుంది.ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది,తీరిక ఎక్కడి నుంచి వస్తుంది.కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి,నిలదీయాలి.ఎందుకంటే ఇలా దేశ వ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు,మన నోట్లో మట్టి కొట్టడం తప్ప. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజ కీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టి పోయింది.ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం,జవహర్ లాల్ నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవాణి ఇరుక్కు పోయిం ది అనేది జగమెరిగిన సత్యం

.వాటి నుంచి ఇవాల్టికి మన భారత మాత,ప్రజలు బయటపడలేక పోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఒక దౌర్భాగ్యస్థితిగా,ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు.కాబట్టి ఇప్పటికైనా మన ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా,మరింతగా వెసలుబాటుతనానికి గురి అయ్యి మున్ముందు భారీ మూల్యం చెల్లిం చాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం.కాబట్టి ' అలస్యం అమృతం విషం ' అంటారే ఆ విధంగా ఇప్పటికైనా ఆశేష ప్రజా నీకం అయిన మనమందరం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా,సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి.లేకపోతే మన పరిస్థితి ' చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా' తయారు అవుతుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

ఏదిఏమైన సుధీర్ఘ కాలంగా మన భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని,రుగ్మతను రూపుమాపక పోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారిపోవడం తథ్యం.ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తల ఎత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే త్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా మనకు తగలకుండా ప్రతిఘటిం చాలి.

అందుకు మనమంతా చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమి తరిమి కొట్టి కనీసం నామరూపాలు కూడా లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత మనందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.అప్పుడే మన ముందు తరాల ప్రజలకు ఓక మంచి భవిష్యత్ ను ఇచ్చినవారమవుతాము. కాబట్టి మన ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభ తరుణం ఇదే!ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి!జై భారత్! మేరా భారత్ మహాన్!

# ఉక్రైన్ ఉక్కిరి బిక్కిరి

రష్యా, ఉక్రైన్ యుద్ధం లో రష్యా భారీ దాడులకు తెగబడింది. ఉక్రైన్ ను కోలుకోలేని దెబ్బ తీసింది. మూడు ఏళ్ళుగా సాగుతున్న ఈ యుద్ధంలో రష్యా దే పై చేయి గా కనిపిస్తోంది. తాజాగా ఉక్రైన్ లోని భారీ విద్యుత్ కేంద్రాలను లక్షంగా చేసుకుని అనేక క్షిపణులను ప్రయోగించింది. రష్యాచేసిన అతి పెద్ద దాడి ఇదే. పలు విద్యుత్ కేంద్రాలు ధ్వంసం కావడం తో ఉక్రైన్ ఉక్కిరిబిక్కిరి అయింది. ఇప్పటికైనా జెలెన్ స్కి కళ్ళు తెరిస్తే మేలు. అనవసరంగా రష్యా తో పెట్టుకుని ఇబ్బందుల పాలైనాడు. అమెరికా మద్దతు లేకపోతే ఈ పాటికి ఉక్రైన్ చేతులు ఎత్తేసి ఉండేది. ఇది రష్యా, ఉక్రైన్ యుద్ధం లా లేదు రష్యా, అమెరికా పరోక్ష యుద్ధంగా ఉంది. ఒక దశలో ఊక్రిన్ విజ్రూంభించిన అది అమెరికా అండ వల్లనే. ఇప్పటికే ఉక్రైన్ చాలా నష్టపోయింది. బైడెన్ కూడా ఉక్రైన్ కు సహాయ సహకారాలు ఇవ్వరాదు. నూతన అధ్యక్షుడిగా అధికారం చేపట్ట బోతున్న ట్రంప్ చెప్పినట్లుగా తాను అధ్యక్షుణ్ణి అయితే యుద్ధాన్ని నివారించి శాంతి నెలకొల్పుతానన్న మాట నిజం చేయాలి. ప్రస్తుత బైడెన్, మరియు పశ్చిమ దేశాలు ఆయుధాలు, ఆర్థిక సహకారం నిలిపి వేయాలి. అప్పుడే ఉక్రైన్ దారికి వస్తుంది. ట్రంప్ అదే చేయవచ్చేమో నని పలువురి అభిప్రాయం. ఉక్రైన్ దగ్గర హాని కలిగించే క్షిపణులు డ్రోన్లు లేవు. ఏవో కొద్దిగ తప్పితే బలమైన ఆయుధాలు లేవు. అది పూర్తిగా అగ్రరాజ్యం పైనే ఆధార పడింది.ఇంత వరకు అమెరికా సరఫరా చేసిన వాటి తోనే యుద్ధం చేస్తూ ఉంది. ట్రంప్ పగ్గాలు స్వీకరించిన తరువాత ఉక్రైన్ కు ఆయుధ పాటవం తగ్గవచ్చు.రష్యా చేసిన భారీ దాడిలో ఉక్రైన్ లోని అనేక మౌలిక వసతులు దెబ్బ తిన్నాయి. పౌరులు పలు ఇబ్బందుల పాలైనారు. జెలెన్ స్కి ఇది గ్రహించకుండా ఇది రష్యా ఉగ్ర దాడి అని దీనికి ప్రపంచ దేశాలు గ్రహించాలి అని ఆ దేశాల మద్దతు పొందే ప్రయత్నం చేస్తున్నాడు. రష్యాను నిలువరించాలనే చాలా తెలివిగా ప్రపంచ దేశాల మద్దతు కోరినట్లు అయింది. యుద్ధం ఆగాలంటే ఒక్కటే మార్గం అమెరికా ఆయుధాలు అందజేయక పోతే ఉక్రైన్ ప్రతి దాడి ఉండదు. అప్పుడు రష్యా, ఉక్రైన్ నుపూర్తిగా తన అధీనం లోకి తీసుకోవచ్చు.ఇక్కడ అమెరికా జోక్యం ఉండరాదు. రష్యానే, ఉక్రైన్ విషయం అమీ తుమి తేలుస్తుంది. ట్రంప్ ఆలోచన కూడా అదే ఉన్నట్లుగా ఉంది. ఎందుకంటే .రష్యా, అమెరికా రెండు కూడా బలియమైన శక్తులే, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లో రెండు కూడా శా శ్వత సభ్య దేశాలు.రెండు దేశాలు ఒక నిర్ణయానికి వస్తే యుద్ధం అనే మాటే ఉండదు.సుస్థిర అభివృద్ధి, ప్రగతి, వాణిజ్యం లో సహకార ధోరణి ఆర్థికంగా ముందడుగు,రెండు దేశాలు అవలంభించాలి. రష్యా, ఉక్రైన్ యుద్ధం నివారణతో ట్రంప్ శాంతి ప్రియుడు అని పించు కుంటాడని ఆశీద్దాం.

-కనుమ ఎల్లారెడ్డి,
93915 23027

## బంగ్లాదేశ్‌లో దాడులపై భారత్ గళం విప్పాలి : కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ



డిల్లీ: బంగ్లాదేశ్ లో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై లోక్సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు."బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలి" అని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్) పరిస్థితిని ఇందిరా గాం ధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్షసీనా దేశం విడిచి వెళ్లి న తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి.నిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించ దానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్కు వెళ్లి చర్చలు జరిపారన్నారు.

# నేడు పార్లమెంటు ముందుకు జమిలీ బిల్లు

● ఇప్పటికే బిజినెస్లో బిల్లును చేర్చిన ప్రభుత్వం ● బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ● మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలకు ప్రస్తుతానికి మినహాయింపు ● బిల్లు ఆమోదానికి 361 మంది ఎంపీల మద్దతు అవసరం ● ఎన్డీఏ కు 293 మంది - ఇండియా కూటమి కి 235 మంది ఎంపీల బలం



న్యూఢిల్లీ: మోడీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికల బిల్లు డిసెంబర్ 17వ తేదీ మంగళవారంనాడు లోక్సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెడతారు. ఇంతకుముందు డిసెంబర్ 16వ తేదీన లోక్సభ బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులను కూడా ప్రభుత్వం సర్క్యులేట్ చేసింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20తో ముగియనున్నాయి.

**బిల్లుకు మోదీ క్యాబినెట్ ఆమోదం :** 'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది. పార్లమెంటు నుంచి స్థానిక సంస్థల వరకూ ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని, ప్రభుత్వ పథకాల అమలుకు కూడా ఎలాంటి అవరోధం ఉండదని అంటోంది. ఏకకాలంలో ఎన్నికలు జరగాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని ప్రధానమంత్రి మోదీ ఇటీవల పలు సందర్భాల్లో చెబుతూ వచ్చారు.కాగా, ప్రస్తుతానికి లోక్సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు మాత్రమే పరిమితం కావాలని కేబినెట్ నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలను ప్రస్తుతానికి మినహాయించాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు సమాచారం. జమిలీ ఎన్నికలపై కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందువల్ల దేశ సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలుగుతుందని టీఎంసీ చెబుతుండగా, జమిలీ ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదని కాంగ్రెస్ అంటోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. 1967 వరకు లోక్సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో పలు మార్పులు చోటుచేసుకొని పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ప్రస్తుతం మరోసారి కేంద్రం జమిలి నినాదం ఎత్తుకోవడం చర్చనీయాంశంగా మారింది. కేంద్రమంత్రి అర్జున్రామ్ మేఘ్వాలే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి పంపనున్నారు. అయితే.. బిల్లు ఆమోదానికి 361 మంది ఎంపీల మద్దతు కావాలి. ప్రస్తుతం ఎన్డీఏ కు 293 మంది ఎంపీల మద్దతు ఉన్నది. విపక్ష ఇండియా కూటమి(%×అంఋ%)కి 235 మంది ఎంపీల బలం ఉన్నది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# తబలా వాద్యకారుడు జాకీర్ హుస్సేన్ ఇక లేరు

● రెండు వారాలుగా ఆసుపత్రిలో చికిత్స ● పరిస్థితి విషమించడంతో ఐసీయూకి తరలింపు ● జాకర్ హుస్సేన్ మరణాన్ని ధృవీకరించిన సోదరి ఖుర్షీద్



న్యూఢిల్లీ : ప్రముఖ తబలా వాద్యకారుడు జాకీర్ హుస్సేన్ సోమవారం ఉదయం (భారత కాలమానం ప్రకారం) శాన్ ఫ్రాన్సిస్కోలోని కన్నుమూశారు. పిటిఐ కథనం ప్రకారం... ఆయన కుటుంబం సభ్యులు ఈ సమాచారాన్ని మీడియాకు అందించారు. హుస్సేన్ కుటుంబం అందించిన వివరాల ప్రకారం... ఆయన ఇడియోపతిక్ పల్మనరీ ఫైబ్రోసిస్ సమస్యల కారణంగా మరణించారు. 73 ఏళ్ల జాకీర్ హుస్సేన్ రెండు వారాలుగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. రెండేళ్ల క్రితమే జాకీర్ హుస్సేన్కు గుండెపోటు రావడంతో డాక్టర్లు స్టెంట్ వేశారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో ఐసీయూకి తరలించి చికిత్స అందించారు. అయినా వైద్యులు కాపాడలేక పోయారు.జాకర్ హుస్సేన్ సోదరి ఖుర్షీద్ కూడా మరణాన్ని ధృవీకరించారు. "ఉపాధ్యాయుడిగా, గురువుగా, అధ్యాపకుడిగా ఆయన చేసిన విశేష కృషి సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేసింది. భవిష్యత్ తరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా స్ఫూర్తిని నింపాలి. సాంస్కృతిక రాయబారిగా, గొప్ప వ్యక్తిగా విశిష్ట వారసత్వాన్ని మిగిల్చారు." హుస్సేన్కు భార్య ఆంటోనియా మిన్నెకోలా, కుమార్తెలు అనిసా ఖురేషి, ఇసాబెల్లా ఖురేషి ఉన్నారు.జాకీర్ హుస్సేన్ భారతదేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన శాస్త్రీయ సంగీతకారులలో ఒకరు. ఆయన్ని 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్ అవార్డులు వరించాయి. జాకీర్ హుస్సేన్ తబలా లెజెండ్ అల్లా రఖా కుమారుడు. ఆరు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్లో ఆయన ఐదు గ్రామీ అవార్డులు సహా అనేక అంతర్జాతీయ పురస్కారాలు గెలుచుకున్నారు. గతేదాది కూడా మూడు అవార్డులు గెలుచుకున్నారు.జాకీర్ హుస్సేన్ మృతిపై ఆదివారం రాత్రి నుంచి చర్చ నడుస్తోంది. మొదట ఆయన మృతి చెందినట్టు సన్నిహితుడు ఫ్లూటిస్ట్ రాకేష్ చౌరాసియా సోషల్ మీడియాలో ప్రకటించారు. దీంతో జాకీర్ హుస్సేన్ లేరని మీడియా మొత్తం ప్రచారం చేసింది. కాసేపటికే అది అబద్ధమని ఆయన కుటుంబ సభ్యులు ప్రకటన విడుదల చేశారు. దీంతో ఇంతకీ ఆయన పరిస్థితి ఏంటని మీడియా ఆరా తీయడం మొదలు పెట్టింది. చివరకు భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు కీలక ప్రకటన చేశారు. అనారోగ్యంతో ఐసీయూలో కన్నుమూశారని తెలిపారు.జాకీర్ హుస్సేన్ తన తబల వాద్యంతో కోట్లాది మనసుల్ని హత్తుకున్న సంగీత విధ్వాంసుడు. ఆయన మృతి సంగీత ప్రపంచానికి తీర్చ లేని లేటుగా ప్రముఖులు సంతాప సందేశాల్లో అభిప్రాయపడుతున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ, క్రికెట్, ఇతర రంగాల ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# రామేశ్వరం-శ్రీలంక మధ్య ఫెర్రీ సర్వీసులు

● భారత్-శ్రీలంక మధ్య రక్షణ సహకారానికి ఒప్పందం ● త్వరలో ఓ తుది రూపం ఇచ్చేందుకు ఇరుదేశాలు అంగీకారం ● శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే, ప్రధాని మోడీల ద్వైపాక్షిక చర్చలు



న్యూఢిల్లీః తమిళనాడులోని రామేశ్వరం- శ్రీలంకలోని తలైమన్నార్ల మధ్య ఫెర్రీ సర్వీసులు మొదలుపెట్టాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రక్షణ సహకారానికి సంబంధించిన ఒప్పందానికి త్వరలో ఓ తుది రూపం ఇచ్చేందుకు అంగీకరించామని చెప్పారు. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకేతో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన మోదీ.. తమిళుల ఆకాంక్షలను శ్రీలంక నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత్లో పర్యటిస్తున్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రక్షణ, ఇంధన, వాణిజ్యంతోపాటు పలు కీలక రంగాల్లో సంబంధాలపై చర్చించామని ఇరువురు నేతలు పేర్కొన్నారు. ఆయా రంగాల్లో తమ భాగస్వామ్యాన్ని మరింత విస్తరిస్తామని.. రెండు దేశాల మధ్య కనెక్టివిటీ మరింత మెరుగుపరిచేందుకు గాను రామేశ్వరం–తలైమన్నార్ల మధ్య ఫెర్రీ సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

హైదరాబాద్ హౌస్లో ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన ద్వైపాక్షిక చర్చలు అనంతరం , హోటల్ ఐటిసి మౌర్యలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడిని వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధంఖర్, కలుసుకున్నారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై వారిరువురు మధ్య చర్చ జరిగిందని సమాచారం అలాగే మంగళవారం సాయంత్రం, రాష్ట్రపతి భవన్లో అధ్యక్షుడు ద్రౌపది ముర్ముతో సమావేశవ ం య్యారు. దేశంలోని పరిస్థితి భారత్ సహకారంపై వారిరువురూ చర్చించినట్టు తెలుస్తోంది. ఇక ఢిల్లీలో జరిగే వ్యాపార కార్యక్రమంలో కూడా అధ్యక్షుడు దిసానాయకే పాల్గొని, భారతదేశం మరియు శ్రీలంక మధ్య పెట్టుబడులు మరియు వాణిజ్య సంబంధాలను ప్రోత్సహించడానికి చర్యలపై సమీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బోధ్గయాను సందర్శిం చనున్నారు.

# ఇక నుంచి వీసా లేకుండానే రష్యాకు




మాస్కోః భారతీయులకు రష్యా ఓ పెద్ద ఆఫర్ ప్రకటించింది. వీసా లేకుండానే ఇండియన్స్ తమ దేశానికి వచ్చేందుకు అనుమతించబోతోంది. ప్రస్తుతం భారత్–రష్యా మధ్య స్నేహపూర్వక సంబంధాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలను మునుపటి కంటే మెరుగ్గా, పటిష్టం చేయడంపై ప్రధాని నరేంద్ర మోదీ - రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య తరచుగా చర్చలు జరుగుతున్నాయి. ఇప్పుడు రష్యా మరోసారి ఈ స్నేహపూర్వక సంబంధాలకు ఉదాహరణగా నిలుస్తోంది. అందులో భాగంగానే భారతీయులకు రష్యా ఓ పెద్ద బహుమతిని అందిస్తోంది. భారతీయులు 2025లో రష్యాకు వీసా లేకుండా ప్రయాణించవచ్చని ప్రకటించింది.


ఇటీవలే రష్యా కొత్త వీసా నిబంధనలను అమలు చేయడం ప్రారంభించింది. ఇందులో భాగంగా భారతీయులు వీసా లేకుండా రష్యాకు వెళ్లవచ్చు. అంతకు ముందు జూన్లో, రష్యా, భారత్ పరస్పరం వీసా పరిమితులను సడలించడానికి ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చించినట్లు అప్పట్లో వార్తలు వ్యాపించాయి. అయితే ఈ నిబంధనలు ఆగస్టు 2025 నుంచి అమలు చేయనున్నట్టు తెలుస్తోంది. అప్పట్నుంచి భారతీయులు వీసా లేకుండా రష్యాకు ప్రయాణించడానికి అర్హులన్నమాట. ఈ ఈ-వీసా(యూనిఫైడ్ ఈ-వీసా...%ఖజుఎ%) జారీ కావడానికి దాదాపు నాలుగు రోజులు పడుతుంది.

గతేడి జారీ చేసి ఇ-వీసాల సంఖ్య పరంగా చూస్తే.. మొదటి ఐదు దేశాలలో భారతదేశం ఉండడం గమనార్హం. భారత ప్రయాణికులకు రష్యా 9 వేల 5 వందల ఈ-వీసాలను ఇచ్చింది. సాధారణంగా భారతీయులు వ్యాపారం లేదా ఇతర అవసరాల కోసం రష్యాకు వెళుతూ ఉంటారు. 2023లో రికార్డు స్థాయిలో 60వేల మంది భారతీయులు మాస్కోను సందర్శించారు. ఇది 2022 కంటే 26 శాతం ఎక్కువ. రష్యాకు ఎక్కువ మంది ప్రయాణించే నాన్-సీఐఎస్ దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. 2024 మొదటి త్రైమాసికంలోనే దాదాపు 1,700 ఇ-వీసాలు జారీ చేశారు.

రష్యా ప్రస్తుతం వీసా రహిత పర్యాటక మార్పిడి కార్యక్రమం ద్వారా చైనా, ఇరాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోంది. ఇప్పుడు రష్యా సైతం భారత్తో వీసారహిత ప్రయాణాన్ని పరిశీలిస్తోంది. ఇదిలా ఉండగా.. ఎందుకు దేశాన్ని సందర్శిస్తున్నారన్న దాంతో సంబంధం లేకుండా యూఈవీ ఉంటే అన్నింటికీ చెల్లుబాటు అయ్యేలా నిబంధనలు సరళీకరించారు. ఈ సౌకర్యాన్ని 55 దేశాలకు వర్తింపజేసింది. ఆ జాబితాలో ప్రస్తుతం భారత్ కూడా చేరింది. చైనా, ఇరాన్ దేశాల పౌరులకు వీసా-ఫ్రీ విధానాన్ని అమలు చేస్తుండగా ఇకపై భారత్కు కూడా అదే సౌకర్యం కలగనుంది.

# అంతర్జాతీయ గీతా మహోత్సవంలో గిన్నిస్ రికార్డ్

● ఎంపిలో "ఏక కాలంలో ఎక్కువమంది గీతాపఠనం ● ప్రపంచ రికార్డ్ సృష్టించిన మధ్యప్రదేశ్ రాష్ట్రం ● ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఎం డాక్టర్ మోహన్ యాదవ్



భోపాల్ - సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆధ్యాత్మికతకు అత్యంత విలువను ఇస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ గీతా మహోత్సవం. భోపాల్ లో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏకకాలంలో ఒకేసారి ఎక్కువమంది భగవద్గీతను చదవడం ద్వారా గిన్నిస్ ప్రపంచ రికార్డు ను నెలకొల్పారు. భగవద్గీత యొక్క కాలాతీత బోధనలను ప్రోత్సహించడం మరియు మధ్యప్రదేశ్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పడం అనేది సాధారణం విషయం కాదు. ఎంతోమంది ఆహోరాత్రులు కష్టపడితేనే ఇలాంటి రికార్డులు నెలకొల్పడం సాధ్యం అవుతుంది. ఇక ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన కోసం ఈవెంట్ లు మరియు రికార్డ్-సెట్టింగ్ కార్యక్రమాలకు ప్రఖ్యాత కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ నాయకత్వంలో నిర్వహించారు. ఆయన యొక్క అద్భుతమైన ప్లానింగ్ వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడం సాధ్యమైంది. తద్వారా మధ్యప్రదేశ్ రాష్ట్రం ఒక ప్రత్యేక ప్రపంచ గుర్తింపును పొందింది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 3,721 మంది పాల్గొని భగవద్గీత నుండి శ్లోకాలు పఠించారు. ఇంతమంది ఒకేసారి భగవద్గీతను ఒకే వేదికపై పఠించడం మూలాన ఈ అనన్యసామాన్యమైన మైలురాయిని సాధించడం జరిగింది. ఈ కార్యక్రమం అన్ని వర్గాల ప్రజలను ఒకచోట చేర్చింది. భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వం పట్ల వారి భక్తి మరియు అంకితభావంతో ఐక్యమైంది. ప్రపంచ వేదికపై భగవద్గీత బోధనలను పరిరక్షించడం మరియు ప్రచారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిబద్ధత మరోసారి చాటి చెప్పినట్లు అయ్యింది. ఈ అద్భుతమైన విజయం మధ్యప్రదేశ్కు గర్వించదగిన క్షణం.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... "ఈ చారిత్రాత్మక విజయం మన ప్రజల సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక శక్తిని ప్రతిబింబిస్తుంది. భగవద్గీత మానవాళికి కాలాతీతమైన మార్గదర్శి. ఈ కార్యక్రమం ద్వారా, మేము భగవద్గీత బోధనలను పఠించడమే కాకుండా, ఆ శ్లోకాల గొప్పదనం , ఐక్యత, స్వీయ-క్రమశిక్షణ మరియు సార్వత్రిక సామరస్య విలువలను ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా చేయగలిగాము అని అన్నారు ఆయన.

ఈ సందర్భంగా ప్రపంచ రికార్డ్ కన్సల్టెంట్ మరియు వ్యూహకర్త నిశ్చల్ బరోట్ మాట్లాడుతూ, "మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కలిసి పని చేయడం మరియు మరొక గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పడం గొప్ప అనుభూతి. ఈ విజయం మన సాంస్కృతిక గొప్పతనాన్ని మాత్రమే కాకుండా మన సంస్థాగత నైపుణ్యం మరియు ప్రపంచ ఆకాంక్షలను కూడా ప్రదర్శిస్తుంది. మరిన్ని రికార్డులు నెలకొల్పేందుకు మధ్యప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయాలని మేము ఎదురుచూస్తున్నాము అని అన్నారు ఆయన.

తాజా రికార్డుతో నిశ్చల్ బరోట్ ఆధ్వర్యంలో మొత్తం 52 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన అరుదైన ఘనత ఆయన సొంతమైంది. రాష్ట్రాలు మరియు కేంద్రంతో కలిసి భారీ స్థాయి రికార్డు ప్రయత్నాలను నిర్వహించడంలో మరియు నిర్వహించడంలో అతను అందరికి మార్గదర్శకుడు అయ్యాడు. రికార్డులు నెలకొల్పే అవకాశమున్న ఆలోచనలను అందించడం, అందరిని ఏకం చేసి భాగస్వామ్యాన్ని సమీకరించడం, రికార్డుకు కావాల్సిన ఏర్పాట్లను దగ్గరుండి చూసుకోవడం మరియు రికార్డుకు కావాల్సిన ఫలితం వచ్చేవరకు విశ్రాంతి లేకుండా పనిచేయడం ఇవే నిశ్చల్ బరోట్ ప్రత్యేకతలు.

రికార్డు సృష్టించిన భగవద్గీత పఠనంతో పాటు... ఈ అంతర్జాతీయ గీతా మహోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శనలు, భగవద్గీత యొక్క లోతైన జ్ఞానాన్ని హైలైట్ చేసే ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉన్నాయి. ఈ చారిత్రాత్మక క్షణాన్ని చూసిన భక్తులు మరియు పండితులతో సహా వేలాది మంది పాల్గొనేవారిని వేడుక ఆకర్షించింది.

ఈ విజయవంతమైన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రయత్నం మధ్యప్రదేశ్ యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రపంచ దృష్టిని తీసుకురావడమే కాకుండా భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని జరుపుకోవడంలో మరియు సంరక్షించడంలో నాయకుడిగా దాని స్థానాన్ని బలోపేతం చేసింది.

## జాకిర్ హుస్సేన్ ఎంతోమందికి స్ఫూర్తి

### ప్రముఖుల నివాళులు



న్యూఢిల్లీ: తబలా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, సంతాపం తెలియజేశారు. జాకిర్ హుస్సేన్ మరణం చాలా బాధాకరమని పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావి అని కొనియాడారు.

'జాకిర్ హుస్సేన్ మరణం తీవ్ర బాధను కలిగిస్తోంది. భారతీయ శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. తన అసమానమైన ప్రతిభతో లక్షలాది మందిని ఆకర్షించారు. తబలాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చారు. భారతీయ శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మారారు. ఆయన ప్రదర్శనలు ఎన్నోతరాల సంగీత విద్వాంసులతో పాటు ఎంతోమంది సంగీతప్రియుల్లో కూడా స్ఫూర్తినింపాయి. జాకిర్ హుస్సేన్ కుటుంబంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు నా సానుభూతి'– **మోదీ**

'జాకిర్ హుస్సేన్.. భారతీయ శాస్త్రీయ సంగీతంలో మహోన్నత వ్యక్తి. ఆయన అద్భుతమైన సంగీత ప్రదర్శనలు తరతరాల సంగీత ప్రియులకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన వారసత్వం సంగీత ప్రపంచంపై ప్రభావం చూపడంతో పాటు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది' – చంద్రబాబు నాయుడు

'ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అభిమానులకు తీరని నష్టం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి' – **మమతాఆబెనర్జీ**

'జాకిర్ హుస్సేన్ సంగీతం ఎప్పటికీ హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయన మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా' – హరీశ్రావు

'పద్మ విభూషణ్ జాకిర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబానికి ఈ లోటును తట్టుకొనే ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా ' – **యోగి ఆదిత్యనాథ్**

## చైనా పర్యటనకు అజిత్ ధోబాల్

గత అక్టోబర్లో న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య ఒప్పందం
ఇండో-చైనా సరిహద్దుల్లోని వాస్తవ నియంత్ర రేఖ వెంబడి గస్తీ
అయినా తగ్గని ఉద్రిక్త వాతావరణం
చైనాలో ధోబాల్ పర్యటించనుండటంతో ఎనలేని ప్రాధాన్యం




న్యూఢిల్లీ: భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ ప్రత్యేక ప్రతినిధుల చర్యల్లో పాల్గొనేందుకు త్వరలో చైనా వెళ్లనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. కీలక దౌత్య సంబంధిత విషయాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. సరిహద్దు ఘర్షణల నివారణ, పెట్రోలింగ్, బఫర్ జోన్లకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించనున్నట్టు సమాచారం. ఇండో–చైనా సరిహద్దుల్లోని వాస్తవ నియంత్ర రేఖ వెంబడి గస్తీ ఏర్పాట్లకు సంబంధించి గత అక్టోబర్లో న్యూఢిల్లీ–బీజింగ్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత చైనాలో ధోబాల్ పర్యటించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

గాల్వాన్ లోయ ప్రతిష్టంభన తర్వాత ఇటీవల సరిహద్దు నుంచి భారత్, చైనాలు వెనక్కి తగ్గాయి. ఈ పరిణామానంతరం భారత్–చైనా సంబంధాలపై పార్లమెంటు ఉభయసభల్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ, చైనా చర్యల వల్ల 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పట్నించి ఇరుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు. అయితే ఇటీవల నిరంతర దౌత్య చర్చల కారణంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పురోగతి కనిపించిందని చెప్పారు. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికి చైనాతో చర్చలకు భారత్ కట్టుబడి ఉందన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాలకు భారత్ తొలి ప్రాధాన్యమిస్తుందని చెప్పారు.

కేంద్ర రక్షణ మంత్రి మంత్రి రాజ్నాథ్ సింగ్ సైతం గత నవంబర్లో చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్ను లావోస్లో కలుసుకున్నారు. సరిహద్దుల్లో ఉద్రికత్తలను నివారించేందుకు ఉభయ దేశాలు పరస్పర విశ్వాసం, నమ్మకంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

## 2026లో బంగ్లాదేశ్ ఎన్నికలు..

### తాత్కాలిక అధినేత యూనస్ కీలక ప్రకటన



ఢాకా: రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికలపై తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివర్లో కానీ, 2026 ప్రారంభంలో కానీ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు స్టేట్ టెలివిజన్తో మాట్లాడారు.బంగ్లాలో ఈ ఏడాది జనవరిలో ఎన్నికలు జరిగాయి. అప్పుడు మళ్లీ విజయం సాధించిన షేక్ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ప్రతిపక్ష పార్టీలు ఆ ఎలక్షన్కు దూరంగా ఉండటం తో ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్కు సునాయాసంగా గెలుపు దక్కింది. ఆ ఎన్నికలు జరిగిన తీరు అంతర్జాతీయ ఆందోళనకు దారితీసింది. ఇక ఆ తర్వాత రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీలీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా తయారీల ఆధారంగా తేదీని నిర్ణయిస్తామని తెలిపారు.

## నెహ్రూ లేఖలను తిరిగి ఇచ్చేయండి : పీఎం మెమోరియల్

న్యూఢిల్లీ : భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ రాసిన లేఖలపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ లేఖలను తమకు తిరిగి అప్పగించాలంటూ ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ప్రధానమంత్రి సంగ్రహాలయ) కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కి లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తీసుకున్నారని, వాటిని తిరిగి తమకు అప్పగించాలని కోరింది. 2008లో 51 బాక్సుల్లో ప్యాక్ చేసిన నెహ్రూ లేఖలను సోనియాగాంధీకి పంపారని, అవి ఆమె వద్దే ఉన్నాయని ప్రధానమంత్రి సంగ్రహాలయ వెల్లడించింది. ఎడ్వినా మౌంట్బాటెన్, ఆల్బర్ట్ ఐన్స్టీన్, జయప్రకాశ్ నారాయణ్, పద్మజా నాయుడు, విజయ లక్ష్మీ పండిట్, అరుణా అసఫ్ అలీ, బాబు జగ్జీవన్ రామ్, గోవింద్ వల్లభ్ పంత్ వంటి ప్రముఖులతో నెహ్రూకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు వాటిలో ఉన్నాయని తెలిపింది. ఈ లేఖలన్నీ తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్లో కోరిన ప్రధానమంత్రి సంగ్రహాలయ .. ఈనెల 10న మరోసారి రాహుల్ గాంధీకి లేఖ రాసింది. కనీసం ఆ లేఖల ఫొటో కాపీస్ లేక డిజిటల్ కాపీస్ అయినా అందించాలని అడిగింది. దేశ తొలి ప్రధానమంత్రిగా నెహ్రూ లేఖలను చారిత్రక ప్రాధాన్యత ఉంది. వాటిని జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ 1971 సంవత్సరంలో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. దేశ ప్రధానుల అరుదైన జ్ఞాపకాలతో ప్రధాని సంగ్రహాలయాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.



# ఆగిన తబలా..

## ప్రముఖ విద్యాంసుడు జాకీర్ హుస్సేన్ అస్తమయం..

**హిందుస్థానీ శాస్త్రీయ సంగీతం, జాజ్ ఫ్యూజన్‌లలోనైపుణ్యం కలిగి ఉన్న జకీర్ హుసేన్ సంగీత ప్రపంచంలో అపారమైన గౌరవాన్ని పొందారు. సంగీత ప్రపంచానికిఆయన చేసిన విశేష కృషికి గాను ఆయనకు పద్మశ్రీ, పద్మవిభూషణ్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి. జాకీర్ తబలా వాద్య నైపుణ్యానికిప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. అయన బాలీవుడ్ పాటలకు కూడా పనిచేశారు. గ్రామీ అవార్డు నుంచి పద్మవిభూషణ్ వరకు అతని జీవితం ఎందరికో ఆదర్శప్రాయం అని చెప్పొచ్చు. కాగా జాకీర్ సన్నిహితుడు ప్రముఖ చిత్రకారుడు రాకేష్ చౌరాసియా కూడా జాకీర్ హుస్సేన్ ఆరోగ్యంపై గత వారం అప్‌డేట్ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ రక్తపోటుకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. జాకిర్ హుస్సేన్ శాన్ ఫ్రాన్సిస్కోలోని హాస్పిటల్లో పల్మొనరీ ఫైబ్రోసిస్‌తో బాధపడుతూ కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.**

ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సమస్యలతో బాధపడుతున్న ఆయన అమెరికాలో శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా ఆరోగ్యం మరింత విషమించి తుదిశ్వాస విడిచారు.

**తండ్రి వద్ద సంగీతం నేర్చు కుని..** జాకీర్ హుస్సేన్ 9 మార్చి 1951న ముంబైలో జన్మించారు. 3 ఏళ్ల వయసులోనే మృదంగం కేవలం 3 సంవత్సరాల వయసులోనే తన తండ్రి నుండి మృదంగం వాయించడం నేర్చు కున్న జాకీర్ హుస్సేన్.. 12 సంవత్సరాల వయసులో కచేరీలలో ప్రదర్శన ఇవ్వడం ప్రారంభించారు.

**విద్య :** ఆయన మహిమ్‌లోని సెయింట్ మైఖేల్స్ ఉన్నత పాఠశాలలో చదివారు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కళాశాల నుంచి పట్టభద్రుడయ్యారు. అతని తండ్రి ఉస్తాద్ అల్లా రఖా దేశంలోని ప్రముఖ పెర్కషన్ వాద్యకారుడు. అతను పండిట్ రవిశంకర్, ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ వంటి గొప్ప కళాకారులతో జుగల్బందీ ప్రదర్శించేవాడు. తన తండ్రి అల్లా రఖా మార్గాన్ని అనుసరించి, ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ సంగీతాన్ని తన కెరీర్‌గా ఎంచుకున్నాడు. ఆ తర్వాత దానినే తన జీవితంగా చేసుకున్నాడు. జాకీర్ హుస్సేన్ చాలా చిన్న వయస్సు నుండి తబలా నేర్చుకోవడం ప్రారంభించాడు. అతని మొదటి గురువు అతని తండ్రి. జాకీర్ హుస్సేన్ 11 సంవత్సరాల వయస్సులో సంగీత శిక్షణ తీసుకున్నాడు. 11 సంవత్సరాల వయస్సులో, ఆయన తన మొదటి సంగీత కచేరీని అమెరికాలో ప్రదర్శించారు. దిగ్గజ సితారిస్ట్ పండిట్ రవి శంకర్‌తో కలిసి 12 ఏళ్ల వయస్సు నుంచే జకీర్ హుస్సేన్ ప్రదర్శనలు ఇవ్వడం గమనార్హం.

1969 లో అమెరికా లోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో సంగీతంలో డాక్టరేట్ సాధించడానికి వెళ్ళాడు. తరువాత అతను అంతర్జాతీయంగా సంవత్సరానికి సుమారు 150 దాకా ప్రదర్శనలు ఇవ్వడం మొదలు పెట్టాడు.

## సంగీత ప్రయాణం



ఆరు దశాబ్దాల సుదీర్ఘ సంగీత జీవితం గడిపిన జాకీర్ హుస్సేన్ భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గడించారు. అనేక అంతర్జాతీయ కళాకారులతో కలిసి పని చేసి తన ప్రతిభతో సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారు. జాకీర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన మృదువైన తబలా వాయిద్యం, అపూర్వమైన సంగీత మేళాన్ని సంగీతప్రియులు ఎప్పటికీ మరిచిపోలేరు.నటనలో కూడా ప్రత్యేకత సంగీతంతో పాటు హుస్సేన్ నటనలోకి కూడా అడుగుపెట్టి ప్రశంసలను అందుకున్నారు. అతను 'హీట్ అండ్ డస్ట్' (1983), 'సాజ్' (1998) వంటి చిత్రాలలో కనిపించారు. సినిమా రంగంలో ఆయన ఇతర ప్రముఖ నటులతో కలిసి నటించారు. 'మొఘల్-ఎ-ఆజం' (1960)లో ఆయన పాత్ర సంగీతానికి మించిన బహుముఖ ప్రజ్ఞను మరింత హైలైట్ చేయడం గమనార్హం. ఒక ఇంటర్వ్యూలో హుస్సేన్ జీవితంలో అంకితభావం, క్రమశిక్షణ ప్రాముఖ్యతను తన తండ్రి తనకు ఎలా నేర్పించారో ప్రేమగా గుర్తు చేసుకున్నారు. ఈ పాఠాలు అతని ప్రముఖ వృత్తిని మరియు వ్యక్తిగత ఎదుగుదలను రూపొందించడంలో కీలకంగా ఉన్నాయి.

**వ్యక్తిగత జీవితం :** జాకీర్ హుసేన్ కథక్ నర్తకి, గురువైన ఆంటోనియా మిన్నెకోలా అనే ఆమెను వివాహం చేసుకున్నాడు. ఆమె అతని మేనేజరు కూడా. వారికి ఇద్దరు అమ్మాయిలు. అనిసా కురేషీ, ఇసబెల్లా కురేషీ. అనిసా లాస్ ఏంజిలెస్ లోని యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా నుంచి గ్రాడ్యుయేట్సినీ నిర్మాణ రంగంలో పనిచేస్తుంది. ఇసబెల్లా మన్ హట్టన్లో నృత్యం మీద అధ్య యనం చేస్తున్నది. జాకీర్ ప్రిన్స్ టన్ విశ్వవిద్యాలయంలోని సంగీత విభాగంలో 2005 నుంచి 2006 మధ్యలో పూర్తి స్థాయి ఆచార్యుడిగా ఉన్నాడు. స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాల యంలో అతిథి అధ్యాపకుడు కూడా. ఆయన ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కో లో నివాసం ఉన్నాడు.

**జకీర్ హుస్సేన్.. తొలి ఆల్బమ్ :** జకీర్ హుస్సేన్.. తొలి ఆల్బమ్, 'లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్,' 1973లో విడుదలైం ది. జకీర్ హుస్సేన్ ప్రత్యేక ప్రతిభకు పేరు గాంచిన తవా, థాలీ వంటి వంటగది పాత్రలకు కూడా ఏదైనా చదునైన ఉపరితలాన్ని ఉప యోగించి లయల(సంగీతాన్ని)ను సృష్టిస్తారు. హుస్సేన్.. జార్జ్ హారిసన్ 1973 ఆల్బమ్ లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్, జాన్ హ్యాండీ 1973 ఆల్బమ్ హార్డ్ వర్క్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఆయన వాన్ మోరిసన్ 1979 ఆల్బమ్ ఇన్‌టు ది మ్యూజిక్ అండ్ ఎర్త్, విండ్ అండ్ ఫైర్ 1983 ఆల్బమ్ పవర్‌లైట్‌లో కూడా ప్రదర్శన ఇచ్చారు.

**వారసత్వ ప్రభావం :** జకీర్ హుస్సేన్‌పై అతని తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తండ్రి ప్రభావం జకీర్ హుస్సేన్‌పై సంగీత శైలిలోనే కాకుండా అతని జీవన విధానంలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ఉస్తాద్ అల్లా రఖా అందించిన విలువలు సంవత్సరాలుగా వివిధ సవాళ్లు, విజయాల ద్వారా ఆయనకి మార్గనిర్దేశం చేశాయి. హుస్సేన్ ప్రదర్శనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూనే ఉన్నాయి. 2016లో, ఆయన లండన్ లోని రాయల్ ఆల్బర్ట్ హాల్ కచేరీలో ప్రదర్శన ఇచ్చారు. దీంతో ప్రదర్శనకు హాజరైన వారం దరిపై చెరగని ముద్ర వేసారు. ఆయన కచేరీలు శ్రోతలను మంత్రముగ్ధలను చేసే వారి శక్తి, క్లిష్టమైన లయలకు ప్రసిద్ధి చెందాయి. జాకీర్ హుస్సేన్ భారతీయ శాస్త్రీయ సంగీతం, ఫ్యూజన్ శైలులు రెండింటిలోనూ కీలక వ్యక్తిగా ఎదిగారు. ఆయన రచనలు సంప్రదాయంలో పాతుకుపోయి కొత్త క్షితిజాలను అన్వేషించడానికి భవిష్యత్ తరాల సంగీతకారులకు మార్గం సుగమం చేశాయి. ఆ తర్వాత జాకీర్ 1991లో ప్లానెట్ డ్రమ్ కోసం డ్రమ్మర్ మిక్కీ హార్ట్‌తో కలిసి పనిచేశాడు. ఇది గ్రామీ అవార్డును గెలుచుకుంది. తరువాత సంవత్సరాల్లో హుస్సేన్ అనేక చిత్రాల సౌండ్‌ట్రాక్‌లకు సహకరించారు. జాకీర్ హుస్సేన్‌కు 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది. అట్లాంటాలో జరిగిన సమ్మర్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలకు సంగీతం అందించిన బృందంలో ఆయన కూడా సభ్యుడు. ఆల్-స్టార్ గ్లోబల్ కాన్సర్ట్‌లో పాల్గొనేందుకు 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కి ఆహ్వానించిన తొలి భారతీయ సంగీతకారుడు కూడా.

**సినిమాల్లో కూడా..** శశికపూర్‌తో కలిసి హాలీవుడ్ సినిమాలో నటించిన జాకీర్ హుస్సేన్ పలు సినిమాల్లో నటించారు. ఆయన 1983 బ్రిటీష్ చిత్రం హీట్ అండ్ డస్ట్‌లో యాక్ట్ చేశారు. శశికపూర్ కూడా ఈ సినిమాలో పనిచేశారు. జాకీర్ హుస్సేన్ 1998లో సాజ్ చిత్రంలో కూడా యాక్ట్ చేశారు. ఈ చిత్రంలో ఆయన సరసన షబానా అజ్మీ నటించింది. ఈ చిత్రంలో షబానా ప్రేమికుడి పాత్రలో జాకీర్ హుస్సేన్ నటించారు. మొఘల్-ఎ-ఆజం (1960) చిత్రంలో సలీం తమ్ముడిగా జాకీర్ హుస్సేన్‌కు కూడా ఆఫర్ వచ్చింది. ఆ సమయంలో అతని తండ్రి దానిని ఆమోదించలేదు. తన కొడుకు సంగీతంపై మాత్రమే దృష్టి పెట్టాలని అనుకున్నాడు.

**పురస్కారాలు:** 1988లో పద్మశ్రీ, 1990 లో భారత దేశపు జాతీయ సంగీత, నాట్య, నాటక సంస్థ సంగీత నాటక అకాడెమీ వారి పురస్కారాన్ని కూడా అందుకున్నాడు. 1999 లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఆయనకు ఆ దేశంలో సాంప్రదాయ కళాకారులకు, సంగీత విద్వాంసులకు ఇచ్చే నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్ తో సత్కరించింది. 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్

**గ్రామీ విజయాలు:** మొత్తం ఐదు గ్రామీ అవార్డులు గెలుచుకున్న జాకీర్, 2024లో జరిగిన 66వ గ్రామీ అవార్డ్స్‌లో ఒకే రాత్రిలో మూడు ట్రోఫీలు గెలిచిన తొలి భారతీయుడిగా జాకీర్ హుస్సేన్ చరిత్ర సృష్టించారు.

**– సత్య ఎంవిఎస్, హైదరాబాద్**

## జాకీర్ హుస్సేన్ అవార్డులు



ఇన్నేళ్ల తన సంగీత ప్రయాణంలో జాకీర్ హుస్సేన్ అనేక అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. జాతీయ స్థాయి అవార్డులతో పాటుగా అంతర్జాతీయ పురస్కారాలు ఎన్నో జాకీర్ హుస్సేన్‌ను వరించాయి. భారత ప్రభుత్వం కూడా అనేక పౌర పురస్కారాలతో ఆయనను గౌరవించింది. 1988లో పద్మశ్రీ అవార్డుతో జాకీర్ హుస్సేన్‌ను గౌరవించిన కేంద్ర ప్రభుత్వం.. 2002లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. 2023లో జాకీర్ హుస్సేన్‌కు పద్మ విభూషణ్ పురస్కారం అందజేసింది. 1990లో జాకీర్ హుస్సేన్‌కు సంగీత్ నాటక్ అకాడమీ అవార్డు కూడా వరించింది. సంగీత ప్రపంచంలో అత్యున్నతమైన పురస్కారంగా సంగీత్ నాటక్ అకాడమీ అవార్డును పేర్కొంటారు. ఈ అవార్డును 1990లో జాకీర్ హుస్సేన్‌కు ప్రదానం చేశారు.






# విరాట్ అవసరమా?

## సునీల్ గవాస్కర్ ఫైర్!

ఆస్ట్రేలియాపై మంచి రికార్డు కలిగిన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈసారి మాత్రం నిరాశ పర్చుతున్నాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లు భారీ స్కోరు సాధించిన పిచ్‌పై సీనియర్ అయిన విరాట్.. తన బలహీనతతో ఔట్ కావడం అభిమానులను తీవ్ర నిరుత్సాహానికి గురి చేస్తోంది. మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో జోష్ హేజిల్‌వుడ్ వేసిన ఆఫ్‌సైడ్ బంతిని ఆడి మరీ వికెట్ కీపర్‌కు దొరికిపోయాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో ఇలా ఔట్ కావడం మూడోసారి. దీంతో కోహ్లీపై భారత దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విరాట్.. ఆ బంతి ఆడటం అవసరమా? అని ప్రశ్నించారు.

ఛానెల్ 7లో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ%ొ% 'యశస్వి జైస్వాల్ అత్యుత్తమ షాట్ ఆడలేదు. భారత్ ముందు 445 పరుగులు ఉన్నాయి. ఈ సమయంలో బ్యాటర్ దృష్టి పరుగులపై మాత్రమే ఉండాలి. బంతిని దూరంగా ఫ్లిక్ చేయడానికి యశస్వి ప్రయత్నించాడు. ఇది ఒక సాధారణ క్యాచ్. మంచి ఫీల్డింగ్ ప్లేసింగ్, పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీ చాలా బాగుంది. ఇక విరాట్ కోహ్లీకి ఆ బంతిని ఆడాల్సిన అవసరం లేదు. ఒకవేళ నాలుగో స్టంప్ మీద బంతిని విసిరితే ఆడేందుకు ప్రయత్నిస్తే ఓకే. కానీ ఇక్కడ బంతి మరీ దూరంగా వెళ్తోంది. ఆ బంతిని ఆడాల్సిన అవసరమే లేదు. కోహ్లీ మరోసారి తీవ్రంగా నిరుత్సాహపరిచాడు. కాస్త ఓర్పు ప్రదర్శించి ఉంటే.. కేఎల్ రాహుల్‌తో కలిసి క్రీజ్‌లో ఉండేవాడు. విరాట్ పేలవ షాట్‌తో అభిమానులను షాక్‌కు గురి చేశాడు' అని అన్నారు. మూడో టెస్టులో భారత్ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 445 పరుగులు చేయగా.. మూడో రోజు ఆట ముగిసే సరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (4), శుభ్‌మన్ గిల్ (1), విరాట్ కోహ్లీ (3), రిషబ్ పంత్ (9) నిరాశపర్చారు. కేఎల్ రాహుల్ (33), రోహిత్ శర్మ (0) క్రీజులో ఉన్నారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌కు భారత్ ఇంకా 394 పరుగులు వెనుకబడి ఉంది.

# భారత్‌ను విసిగించిన వరుణుడు!

- ముగిసిన మూడో రోజు ఆట..
- బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో మూడో టెస్టుకు తీవ్ర అంతరాయం
- తొలి రోజు మాదిరిగానే.. ఎక్కువసేపు సాగని మూడో రోజు ఆట




గబ్బా టెస్టులో ఆసీస్ బౌలర్లతోపాటు భారత బ్యాటర్లను వరుణుడు కూడా విసిగించాడు. వర్షం కారణంగా ఇవాళ 33 ఓవర్ల ఆట మాత్ర మే సాగింది. అందులోనూ టీమ్ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 17 ఓవర్లను ఎదుర్కొని 51/4 స్కోరుతో నిలిచింది. క్రీజ్‌లో కేఎల్ రాహు ల్ (33లి), కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నారు. వర్షం అంతరాయం కలిగిం చడంతోనే భారత్ మరిన్ని వికెట్లను చేజార్చుకోలేదని మరోవైపు క్రికెట్ అభిమానులు కామెంట్లు చేస్తుండటం గమనార్హం. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 394 పరుగులు వెనకబడి ఉంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

**అవేం షాట్లు? :** ఆస్ట్రేలియాను 445 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్ ( తొలి ఇన్నింగ్స్‌ను బౌండరీతో ప్రారంభించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) మొదటి బంతినే ఫోర్ కొట్టాడు.

అంతా ఓకే అనుకొనేలోపే రెండో బాల్‌కు యశస్వి ( దొరికిపోయాడు. ఈసారి మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లోనే ఔట్ కావడం గమనార్హం. గత టెస్టులో మాదిరిగా ఎల్బీ కాకుండా.. షార్ట్ మిడాఫ్‌లో మిచెల్ మార్ష్ చేతికి యశస్వి క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ (1) మూడో బంతికే ఆఫ్‌సైడ్ షాట్‌కు యత్నించి స్లిప్‌లో మార్ష్‌కు దొరికిపోయాడు. ఇక విరాట్ కోహ్లీ (3) తన బలహీనతను మరోసారి బయటపెట్టాడు. ఆఫ్ సైడ్ పడిన బంతిని ఆడి కీపర్‌కు విరాట్ క్యాచ్ ఇచ్చాడు. ఈ దశలో రెండుసార్లు వర్షం రావడంతో మ్యాచ్ సాగలేదు. మళ్లీ ఆట ప్రారంభమైన కాసేపటికే రిషభ్ పంత్ (9)ను కమిన్స్ బోల్తా కొట్టించాడు. ఇది కూడా వికెట్ కీపర్ అలెక్స్ కేరీ చేతుల్లోనే పడింది.

**కేఎల్ ఒక్కడే..** వరుణుడు అంతరాయం కలిగిస్తూ ఓ వైపు విసిగించాడు. మరో వైపు ఆసీస్ బౌలర్ల దెబ్బకు వికెట్లుపడ్డాయి. అయినాసరే కేఎల్ రాహుల్ మాత్రం తన ఏకాగ్రతను కోల్పోలేదు. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో తాను ఎదుర్కొన్న రెండో బంతే ఎడమ చేయి మణికట్టు వద్ద బలంగా తాకింది. వైద్యచికిత్స చేయించుకుని.. మరింత సాధికారికంగా ఆడాడు. చూడచక్కని షాట్లతో అలరించాడు. నాలుగు బౌండరీలు బాదాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 2.. జోష్ హేజిల్‌వుడ్, పాట్ కమిన్స్ చెరో వికెట్ తీశారు. ఇప్పటికే భారత్ బాగా వెనకబడి ఉంది. ఈక్రమంలో క్రీజ్‌లో ఉన్న రోహిత్ - కేఎల్ రాహుల్‌తోపాటు బ్యాటర్లు నితీశ్ రెడ్డి, రవీంద్ర జడేజాపైనే అంతా భారం ఉంది. ఫాలోఆన్ గండం నుంచి తప్పించుకోవాలంటే కనీసం 246 పరుగులు చేయాలి. దీంతో టీమ్ఇండియా ఇంకా 195 రన్స్ చేయాలి.



# దిమాక్ ఉందా?

## ఆకాశ్ దీప్‌పై రోహిత్ శర్మ ఆగ్రహం!




బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో భారత్ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 445 పరుగులు చేయగా.. మూడో రోజు ఆట ముగిసే సరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. ఈ టెస్టులో భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మినహా మిగతా వారు విఫలమయ్యారు. ఆకాశ్ దీప్ 29.5 ఓవర్లలో 95 రన్స్ మాత్రమే ఇచ్చి ఒకే ఒక్క వికెట్ పడగొట్టాడు. అంతేకాదు పిచ్‌కు అవతల చాలా బంతులను విసిరాడు. దాంతో కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఆస్ట్రేలియా బ్యాటర్ అలెక్సీ కేరీ బ్యాటింగ్ చేస్తుండగా.. 114వ ఓవర్‌ను ఆకాశ్ డీప్ వేశాడు. వికెట్లకు చాలా దూరంగా.. పిచ్‌కు అవతల బంతిని విసిరాడు. బంతిని అందుకోవడానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ చాలా కష్టపడ్డాడు. వెంటనే ఫీల్డ్ అంపైర్ వైడ్‌గా ఇచ్చాడు. దీంతో స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ శర్మ ఒక్కసారిగా ఫైర్ అయ్యాడు. 'నీ బుర్రలో ఏమైనా ఉందా?' అంటూ అసహనం వ్యక్తం చేశాడు. రోహిత్ వ్యాఖ్యలు అక్కడి స్టంప్ మైక్స్‌లో రికార్డయ్యాయి. ఆ వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

మూడో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (33), రోహిత్ శర్మ (0) క్రీజులో ఉన్నారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌కు టీమిండియా ఇంకా 394 పరుగులు వెనుకబడి ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 2 వికెట్లు పడగొట్టగా.. జోష్ హేజిల్‌వుడ్, ప్యాట్ కమిన్స్ చెరో వికెట్ పడగొట్టారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 445 పరుగులకు ఆలౌట్ అయింది. ట్రావిస్ హెడ్ (152), స్టీవ్ స్మిత్ (101)లు సెంచరీలు చేశారు.

# భారత్‌దే జూనియర్ హాకీ ఆసియా కప్

## ఫైనల్లో చైనాపై విజయం




మస్కట్: మహిళల జూనియర్ ఆసియా కప్ హాకీ టోర్నీలో భారత జట్టు వరుసగా రెండోసారి చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం చైనాతో జరిగిన ఈ ఫైనల్లో భారత్ పెనాల్టీ షూటౌట్ ద్వారా 4-2 తేడాతో విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. మొదట పెనాల్టీ స్ట్రోక్ ద్వారా చైనా గోల్ సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత 41వ నిమిషంలో దీపిక గోల్‌తో భారత్ పోటీలోకి వచ్చింది. విజేతను తేల్చేందుకు పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇందులో భారత్ 4 గోల్స్ చేసి ఒక్కసారి మాత్రమే విఫలం కాగా.. అటు చైనా ప్రయత్నాలను గోల్‌కీపర్ నిధి అద్భుతంగా అడ్డుకోవడంతో కేవలం రెండు గోల్స్ చేసి నిరాశలో మునిగింది. కాగా భారత ప్లేయర్లకు తలా రెండేసి లక్షల నజరానాను హాకీ ఇండియా ప్రకటించింది.

# 6,6,6,6,6,6,6..

## వామ్మో.. ఇదేం బాదుడు భయ్యా..




పాకిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో గెలుపొందిన దక్షిణాఫ్రికా రెండో మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. 4 ఓవర్లలో 57 పరుగులు.. ఈ యాభై ఏడు పరుగుల్లో కొట్టిన సిక్సర్ల సంఖ్య 7. ఇలా దక్షిణాఫ్రికా బ్యాటర్లు చీల్చి చెండాడిన బౌలర్ పేరు హారిస్ రౌఫ్. సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్ మైదానంలో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నిర్ణయాన్ని సమర్థిస్తూ సయీమ్ అయ్యూబ్ (98) అర్ధ సెంచరీతో రాణించగా, లోయర్ ఆర్డర్‌లో వచ్చిన ఇర్ఫాన్ ఖాన్ 30 పరుగులు చేశాడు. ఫలితంగా 20 ఓవర్లలో పాక్ స్కోరు 5 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న పాకిస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉంది. అయితే, ఈ నమ్మకాన్ని సౌతాఫ్రికా ఓపెనర్ రీజా హెండ్రిక్స్ పవర్‌ప్లేలోనే వమ్ము చేశాడు. ఎందుకంటే దక్షిణాఫ్రికా జట్టు తొలి ఆరు ఓవర్లలో 52 పరుగులు చేసింది.

ముఖ్యంగా హారిస్ రవూఫ్ వేసిన తొలి ఓవర్‌లోనే రీజా హెండ్రిక్స్ 2 భారీ సిక్సర్లతో 14 పరుగులు పిండుకున్నాడు. 11వ ఓవర్‌లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన రవూఫ్‌పై రాస్సీ వాన్ డెర్ డస్సెన్ మరో రెండు సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్‌లోనూ 14 పరుగులు రాబట్టాడు.

ఆ తర్వాత హారిస్ రవూఫ్ 16వ ఓవర్ బౌల్ చేశాడు. ఈసారి కూడా రీజా హెండ్రిక్స్ 2 భారీ సిక్సర్లతో మొత్తం 16 పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్‌లో హారిస్ రవూఫ్ వేసిన ఓవర్‌లో రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 1 సిక్స్ కొట్టి మొత్తం 13 పరుగులు సాధించాడు.

దీంతో హారిస్ రవూఫ్ 4 ఓవర్లలో 7 సిక్సర్లు, 1 ఫోర్ కొట్టి 57 పరుగులు చేశాడు. ఈ యాభై ఏడు పరుగులతో దక్షిణాఫ్రికా జట్టు 19.3 ఓవర్లలో 210 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది.

# బుమ్రాకు ఫిమేల్ కామెంటేటర్.. సారీ




టీమిండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాను ఓ మహిళా కామెంటేటర్ క్షమాపణలు కోరింది. తాను కావాలని అనలేదంటూ అతడికి సారీ చెప్పింది. జరిగిందేదో జరిగింది, వదిలేయాలని రిక్వెస్ట్ చేసింది. తాను ఒకటి మాట్లాడితే.. సోషల్ మీడియాలో ఇంకో విధంగా వైరల్ అయిందని, తప్పుడు ఉద్దేశంతో తాను అనలేదని వాపోయింది.

**రెస్పెక్ట్ ఇస్తా :** బుమ్రాకు సారీ చెప్పింది ప్రముఖ కామెంటేటర్ ఇషా గుహ. జస్‌ప్రీత్ సహా టీమిండియాకు ఆడిన గొప్ప ఆటగాళ్లందర్నీ తాను ప్రశంసించానని.. వాళ్లు అంటే తనకు ఎంతో ఇష్టం అని తెలిపింది. ఈ ఆట కోసం తమ జీవితాలను ధారపోసిన ప్లేయర్లు అంటే తనకు గౌరవం ఉందని ఆమె చెప్పుకొచ్చింది. తన మాటల్ని పూర్తిగా వింటే ఈ విషయం అర్థమవుతుందని పేర్కొంది ఇషా గుహ. బుమ్రా ఘనతల్ని పొగిడేందుకు ప్రయత్నించానని.. కానీ తాను వాడిన పదాలు తప్పుడు అర్థాలకు దారితీశాయని వాపోయింది. తనను క్షమించాలని కోరింది.

**బుమ్రా ఓ కోతి :** బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కామెంటేటర్స్‌లో ఇషా గుహ కూడా ఉంది. గబ్బా టెస్ట్‌కు కామెంట్రీ చేస్తూ బుమ్రా గురించి ఆమె అభ్యంతకర కామెంట్ చేసింది. కోతి లేదా జంతువు అనే అర్థం వచ్చేలా అతడ్ని సంబోధించింది. దీంతో ఇది కాస్తా కాంట్రవర్సీకి దారితీసింది. అంత తోపు బౌలర్‌ను అలా పిలవడం ఏంటని ఇషాపై విరుచుకుపడుతున్నారు నెటిజన్స్. జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన ఆమెను వదిలేది లేదంటూ సీరియస్ అవుతున్నారు. ఇదే విషయంపై ఆమె తాజాగా రియాక్ట్ అవుతూ సారీ చెప్పింది. ఇషా క్షమాపణలు కోరడంపై టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. లైవ్‌లో అందరూ చూస్తుండగా సారీ చెప్పడం గ్రేట్ అని ఆమెను మెచ్చుకున్నాడు. దీనికి ఎంతో ధైర్యం కావాలన్నాడు.

# షకీబ్ అల్ హసన్‌కు షాక్

## బౌలింగ్ యాక్షన్‌పై ఐసీసీ వేటు



బంగ్లాదేశ్ దిగ్గజ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్‌కు వరుస షాక్‌లు తగిలాయి. ముందుగా షకీబ్ బౌలింగ్ యాక్షన్‌పై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) నిషేధం విధించగా.. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కూడా నిషేధం విధించింది. అంతర్జాతీయ క్రికెట్ సహా దేశ, విదేశీ బోర్డులకు సంబంధించి ఏ లీగ్‌లలో బౌలింగ్ చేయకుండా ఐసీసీ నిషేధించింది. ఈమేరకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) ఓ ప్రకటనను విడుదల చేసింది. షకీబ్ అన్ని రకాల క్రికెట్‌లో బ్యాటర్‌గా మాత్రం కొనసాగవచ్చు.

'మా ప్లేయర్ షకీబ్ అల్ హసన్ బౌలింగ్‌ను నిషేధిస్తున్నట్లు ఐసీసీ మాకు సమాచారం ఇచ్చింది. ఈసీబీ విచారణ అనంతరం ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు విదేశాల్లోని ఏ లీగ్‌లలో కూడా షకీబ్ బౌలింగ్ చేయకూడదు. బౌలింగ్ యాక్షన్ కారణంగానే అతడికి ఈ పరిస్థితి ఎదురైంది' అని బీసీబీ తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబరులో కౌంటీ మ్యాచ్‌లో షకీబ్ అల్ హసన్ బౌలింగ్ యాక్షన్‌పై ఫిర్యాదులు రావడంతో ఈసీబీ పరీక్షించింది. షకీబ్ మోచేయి 15 డిగ్రీల కంటే ఎక్కువగా వంపు తిరిగినట్లు తేలింది. దాంతో ఐసీసీ అతడిపై వేటు వేసింది.

షకీబ్ అల్ హసన్ కొన్ని నెలల క్రితం టీ20 ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యాడు. షకీబ్ ఇప్పుడు కెరీర్ ముగింపులో ఉన్నాడు. ఇటీవల భారత్‌తో టెస్టు సిరీస్ సందర్భంగా.. స్వదేశంలో చివరి టెస్టు ఆడాలనుందని షకీబ్ చెప్పాడు. అయితే బంగ్లాదేశ్‌లో అల్లర్ల కారణంగా మిర్పూర్‌లో దక్షిణాఫ్రికాతో ఫేర్‌వెల్ టెస్టు ఆడలేకపోయాడు. సరైన ఫామ్ లేని షకీబ్‌ను వన్డే స్క్వాడ్ నుంచి కూడా బీసీబీ మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది. స్వదేశానికి వెళ్లలేని పరిస్థితులలో విదేశీ టోర్నీల్లో ఆడుతున్నాడు. ఇప్పుడు అతడి బౌలింగ్ యాక్షన్‌పై వేటు పడడంతో దాదాపుగా అతడి కెరీర్ క్లోజ్ అయినట్లే.

# సూర్య సినిమా

# కన్నప్పలో మోహన్‌లాల్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ చేపట్టిన ప్రమోషన్ కార్యక్రమాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్లు భాగమవుతున్నారు. ఇటీవలి కాలంలో చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేసిన యూనిట్.. తాజాగా మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్ లాల్, కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ రిలీజ్ చేశారు. గంభీరమైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్ లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్ గా మారింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.

## 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'

### గ్రిప్పింగ్ ట్రైలర్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది, థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. మేరీ అనే యువతి హత్య సంచలనంగా మారడంతో బీచ్‌లో జరిగే వరుస హత్యల చుట్టూ కథ తిరుగుతుంది. కేసును ఛేదించలేక, పోలీసులు క్రియేటివ్, కాలిక్యులేటివ్ ఎప్రోచ్ తో పాపులరైన ఒక ప్రైవేట్ డిటెక్టివ్‌ను నియమిస్తారు. డిటెక్టివ్ గ్రామంలోని ప్రేమజంటతో సహా అనుమానితులను ఏడుగురిని గుర్తిస్తాడు. రైటర్ మోహన్ కథను ఎంగేజింగ్, సస్పెన్స్‌గా ప్రజెంట్ చేశారు. వెన్నెల కిషోర్ శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ టైటిల్ క్యారెక్టర్ కు జీవం పోశాడు. అతని హ్యూమర్ బిహేవియర్ ఉన్నప్పటికీ, కేసును పరిష్కరించడంలో అతని పద్ధతి, తెలివితేటలు ఆకట్టుకునేలా ఉనాయి. రవితేజ మహద్యం, అనన్య నాగళ్ల ప్రేమ జంటగా నటించగా, సీయా గౌతమ్ పోలీస్ కానిస్టేబుల్‌గా ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.



## 'హరికథ'కు అద్భుతమైన స్పందన


వెర్సటైల్ యాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, దివి, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో 'హరికథ' వెబ్ సిరీస్ గత వారం విడుదలైన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై 'టీజీ విశ్వ ప్రసాద్' నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌కు 'మ్యాగీ' దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ డిసెంబర్ 13న డిస్నీ హాట్‌స్టార్‌లో



విడుదలై ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. హరికథ సిరీస్‌లోని స్క్రీన్ ప్లే, గ్రిప్పింగ్ కథనం, మాటలు, విజువల్స్ ఇలా క్రాఫ్ట్స్ గురించి ఆడియెన్స్ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు, ఈ సిరీస్ ఓటిటిలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకుల అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంత అద్భుతమైన విజయం సాధించిన క్రమంలో నిర్మాత 'టీజీ విశ్వ ప్రసాద్' 'హరికథ' టీంతో కలిసి గ్రాండ్ సక్సెస్ పార్టీని నిర్వహించారు.

# "సంబరాల ఏటిగట్టు"లో సాయి దుర్గతేజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ "సంబరాల ఏటిగట్టు"లో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి దుర్గతేజ్ మేకోవర్ అయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన "సంబరాల ఏటిగట్టు" సినిమా కార్నేజ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ వీడియోలో వారియర్ లాంటి ఫిజిక్ తో సాయిదుర్గ తేజ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. స్ట్రిక్ట్ డైట్, ఎక్సర్ సైజ్ తో ఈ సినిమా క్యారెక్టర్ కు తగినట్లు మారిపోయారు సాయిదుర్గ తేజ్. ఈ ఇంటెన్స్ యాక్షన్ సినిమాకు, తన క్యారెక్టర్ కు వందశాతం న్యాయం చేసేందుకు సుప్రీమ్ హీరో పెడుతున్న ఎఫర్ట్స్ ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. సంబరాల ఏటిగట్టు కార్నేజ్ చూస్తే ఈ సినిమాతో సాయి దుర్గతేజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారో తెలుస్తోంది.



## విడుదల-2 థియేటర్ ఎక్స్‌పీరియన్స్ చేయాలి: విజయ్ సేతుపతి

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల -1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల-2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత, శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు.



ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌ల్లో భాగంగా హీరో విజయ్ సేతుపతి, హీరోయిన్ మంజు వారియర్ హైదరాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ " విడుదల-2 సినిమాలో నటించడం ఎంతో గర్వంగా ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఇచ్చే సపోర్ట్ ఎంతో గొప్పగా ఉంటుంది. ఇటీవల నా మహారాజా చిత్రాన్ని సూపర్‌హిట్ చేశారు. ఆ కోవలోనే విడుదల-2 కూడా మిమ్ములను ఎంతగానో అలరిస్తుందనే నమ్మకం వుంది. ఇళయరాజా సంగీతం ఈ చిత్రానికి బాగా ప్లస్ అవుతుంది. అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాలి. అందరిని ఎంతో సంతృప్తి పరిచే చిత్రమిది" అన్నారు.

## శివకార్తికేయన్, సుధా కొంగర అనౌన్స్‌మెంట్

ట్యాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ తన మైల్ స్టోన్ 25వ మూవీ కోసం నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సుధా కొంగరతో కొలాబరేట్ అవుతున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీలో జయం రవి, అథర్వ, శ్రీలీలకీ రోల్స్ పోషించనున్నారు. ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్ బ్యానర్ పై ఆకాష్ బాస్కరన్ గ్రాండ్‌గా నిర్మించనున్నారు. ఈ మచ్ అవైటెడ్ మూవీని మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆకాష్ బాస్కరన్ మాట్లాడుతూ.. మా ప్రొడక్షన్ నెం.2 చిత్రాన్ని తన అసాధారణ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతిభావంతుడైన హీరో శివకార్తికేయన్ తో గ్రాండ్‌గా నిర్మిస్తునందుకు ఆనందంగా వుంది. శివకార్తికేయన్ 25వ చిత్రాన్ని నిర్మించడం మాకు గొప్ప సంతోషాన్ని ఇస్తోంది. ఈ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ జాతీయ అవార్డు-విన్నర్ డైరెక్టర్ సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్నారు. ఇది అత్యంత భారీ అంచనాల చిత్రాలలో ఒకటిగా నిలుస్తోంది. అసాధారణమైన కథలను ఎంచుకునే నటులు జయం రవి, అథర్వ, శ్రీలీల ఈ ప్రాజెక్ట్‌లో చేతులు కలపడం మాకు సంతోషంగా ఉంది. ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి కె. చంద్రన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చనున్నారు అన్నారు.



## UI రెగ్యులర్ ఫిలిం కాదు షాకింగ్‌గా ఉంటుంది: ఉపేంద్ర

సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్- ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్ట్రావగంజా' 'UI' ది మూవీ' తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ 'UI' వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్



తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20 న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన, నిర్మాత ఎస్ కే ఎన్ అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. సూపర్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ.. ముందుగా తెలుగు ఇండస్ట్రీకి కృతజ్ఞతలు. ఇండియానే కాదు.. వరల్డ్ నే షేక్ చేస్తుంది టాలీవుడ్. 1000 కోట్లు, 2000 కోట్లు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ కొడుతున్నారు. అయినప్పటికీ ఒక చిన్న టాలెంట్ ని చూసి కూడా గొప్పగా ఆదరిస్తున్నారు. దానికి నేనే నిదర్శనం. మీ ప్రేమను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. బుచ్చిబాబు ఉప్పెన సినిమా చూసి షాక్ అయ్యాను. ఆయన ఫస్ట్ సినిమాల అనిపించలేదు. రామ్ చరణ్ తో నెక్స్‌ట్ ఫిల్మ్ చేస్తున్నారు. ఐ విష్ హిం ఆల్ ద వెరీ బెస్ట్. బేబీ సినిమా నాకు చాలా నచ్చింది. అలాంటి ఆలోచన దర్శక నిర్మాతలకు ఎలా వచ్చిందో అని ఆశ్చర్యపోయాను. తెలుగు ఆడియన్స్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను 20 ఏళ్ల క్రితం చేసిన సినిమాల్ని ఇంకా గుర్తుపెట్టుకుని నన్ను ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. మీ అందరి ప్రేమ, ప్రోత్సాహం చూస్తుంటే ఇంకా అద్భుతమైన సినిమాలు తీయాలని తపన కలుగుతుంది. ఈ గొప్పతనం అంతా ప్రేక్షకులదే.




## ఫిబ్రవరి 14న 'లైలా'

బోల్డ్, యూనిక్ సబ్జెక్ట్స్ ఎంచుకునే మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ మూవీ 'లైలా'లో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్ లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన 'లైలా' రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మేకర్స్ గతంలో లైలా ఐ లుక్ ని రిలీజ్ చేయగా విశ్వక్‌సేన్ క్యారెక్టర్ అందరినీ మెస్మరైజ్ చేసింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున లైలా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రొమాంటిక్ జానర్ లో వస్తున్న సినిమాకి లవ్ సీజన్ రిలీజ్ కి పర్‌ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ స్టైలిష్ అవతార్, స్పోర్టింగ్ ట్రెండీ ఎటైర్, సన్ గ్లాసెస్ తో కనిపించారు. చొక్కాతో తన ముఖాన్ని దాచుకున్నట్లు ఇంట్రస్టింగ్ గా ప్రజెంట్ చేశారు. 2025 న్యూ ఇయర్ రోజున లైలా ఫస్ట్ రోజ్‌ని రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ఓవర్ అయ్యారు.

## "ఫియర్" కు ప్రేక్షకుల స్పందన సంతోషాన్నిస్తుంది

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటించిన సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందించారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో




కనిపించారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70 కి పైగా అవార్డ్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా రిలీజైన అన్ని సెంటర్స్ లో సూపర్ హిట్ టాక్‌తో రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో "ఫియర్" సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. హరిత గోగినేని మాట్లాడుతూ - "ఫియర్" సినిమాకు ప్రేక్షకుల నుంచి మీడియా నుంచి వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఈ సినిమా గురించి ఇప్పటిదాకా చెప్పని కొన్ని విషయాలు రివీల్ చేయాలనుకుంటున్నా. మా సినిమాను 16 రోజుల్లో కంప్లీట్ చేశాం. ఆ తర్వాత ఇంటర్నేషనల్ అవార్డ్స్‌కు అప్లై చేశాం. 39 ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్ లో 70కి పైగా అవార్డ్స్ వచ్చాయి. సినిమా స్టార్ట్ చేసిన 7 నెలల్లో ఫస్ట్ కాపీ రెడీ చేశాం. ఇవన్నీ "ఫియర్" సినిమా విషయంలో మేము సాధించిన విజయాలుగానే భావిస్తాం. ఒక చిన్న చిత్రాన్ని ఇంత తక్కువ టైమ్‌లో మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో అన్ని హంగులతో రూపొందించి రిలీజ్ చేయడం మామూలు విషయం కాదు. అందుకు మా టెక్నీషియన్స్, ఆర్టిస్టులు ఎంతో కోపరేట్ చేశారు.

## ఓటిటిలో "లగ్గం"

సుబిషి ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన లగ్గం ఓటిటిలో విడుదలై పది రోజులు అవుతున్నా లగ్గం సందడి తగ్గలేదు. రెండు మనసులు ముడి పడడమే "లగ్గం" అంటే.. అనే థీమ్‌తో వచ్చిన ఈ చిత్రం ఆహా, అమెజాన్ ప్రైమ్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. తమ పెళ్లి



క్యాసెట్ చూసుకున్నంత మురిపెంగా, సంబరంగా ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చూస్తు న్నారు. తడి ఆరని కన్నులతో తమ స్పందనల్ని సోషల్ మీడియా వేదికల మీద పంచుకుంటున్నారు. తెలంగాణ నేపథ్యంలో చెప్పిన ప్రతి తెలుగింటి కథ "లగ్గం".. అంటూ నీరాజనాలు పడుతున్నారు. ప్రవాసాంధ్రులైతే మరొక "పెళ్లి పుస్తకం" అని చెబుతున్నారు. ఈ స్పందనలన్నీ చూశాక.. "ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మరి ఇదిగాక వైభవం నొకటి కలదా.." అనే అన్నమాచార్యుని ఆనందమే చిత్రబృందానిది. ఓటీటీలో హిట్ అయినా సందర్భంగా రామానాయుడు స్టూడియోలో నటకిరిటి రాజేంద్రప్రసాద్, చిత్ర రచయిత దర్శకుడు రమేశ్ చెప్పాల, చరణ్ అర్జున్, ఎడిటర్ నాగేశ్వర్ రెడ్డి, రచ్చ రవి, వడ్లమాని, వివా రెడ్డి ఇంకా ఈ చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొని కేక్ కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. దర్శకుడు మాట్లా డుతూ "లగ్గం సినిమా నాకు దర్శకుడిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అభినందనలు వస్తున్నాయి. ఇంకా చూడని వాళ్ళు అమెజాన్, ఆహాలో గాని తప్పకుండా చూడండి" అన్నారు.



ఐశ్వర్యలక్ష్మీ

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.